




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 336 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 10 ఆగస్టు 202 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :336 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 10 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# ఒక కప్పు అరకు కాఫీని కొట్టేది ఇంకేదీ లేదు





- పాడేరులో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం
- రూ.482 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీస్పెషాలిటీ ఆస్పత్రుల ఏర్పాటు
- అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలను టూరిజం క్లస్టర్లుగా అభివృద్ధి
- ఆదివాసీలకు 54 వేల ఇళ్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి హామీ

పెన్ పవర్ డెస్క్:ప్రపంచవ్యాప్తంగా తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్న అరకు కాఫీ ఖ్యాతిని మరింతగా పెంచేందుకు, దాని ద్వారా గిరిజన రైతుల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఇప్పటికే ఉన్న కాఫీ సాగుకు అదనంగా మరో లక్ష ఎకరాల్లో కొత్తగా తోటల పెంపకాన్ని ప్రోత్సహించి, గిరిజనుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఒక కప్పు అరకు కాఫీని కొట్టేది ఇంకేదీ లేదని అంటు సోషల్ మీడియాలోనూ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం వంజంగిలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “అరకు కాఫీ అంటే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఒక బ్రాండ్. నేను ప్రమోట్ చేసిన ఈ బ్రాండ్‌ను పారిస్ వంటి నగరాల్లో సైతం ప్రదర్శించాం. ప్రస్తుతం పాడేరు ఏజెన్సీ పరిధిలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగవుతుండగా, దానిపై 2.46 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పుడు మరో లక్ష ఎకరాల్లో సాగును విస్తరించి గిరిజన రైతన్నలకు మరింత చేయూతనిస్తాం” అని భరోసా ఇచ్చారు. ఒకప్పుడు ఏజెన్సీ ప్రాంతాలంటే గంజాయికి అడ్డా అనే చెడ్డపేరు ఉండేదని, గత ప్రభుత్వ హయాంలో

వివరాలు 2లో..

## మా కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు రజనీకాంత్ గారు అండగా నిలిచారు

- సినిమాల్లో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సూపర్ స్టార్ రజనీకాంత్
- రజనీకాంత్‌పై ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు
- ‘కూలీ’ సినిమాకు శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్
- రజనీకాంత్‌పై ప్రత్యేకంగా ఎడిట్ చేసిన వీడియో షేర్



పెన్ పవర్ డెస్క్:సూపర్ స్టార్ రజనీకాంత్‌పై ఆంధ్రప్రదేశ్ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రజనీకాంత్ సినీ ప్రస్థానంలో 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, తమ కుటుంబానికి కష్టకాలంలో ఆయన అందించిన మద్దతును గుర్తుచేసుకున్నారు. ఈ మేరకు లోకేశ్ సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేశారు. “రజనీకాంత్ శకంలో మనం జీవించడం అదృష్టం. ఆయన చిత్ర పరిశ్రమలో 50 ఏళ్లు పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చే విషయం” అని లోకేశ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇదే సమయంలో ఆయన తమ కుటుంబంతో రజనీకి ఉన్న అనుబంధాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. “మా కుటుంబం అత్యంత కష్ట కాలంలో ఉన్నప్పుడు రజనీకాంత్ గారు మాకు అందించిన అచంచలమైన మద్దతును ఎప్పటికీ మర్చిపోలేను” అని లోకేశ్ భావోద్వేగంగా తెలిపారు. ఈ సందర్భంగా రజనీకాంత్ నటిస్తున్న ‘కూలీ’ చిత్ర బృందానికి విజయం చేకూరాలని ఆకాంక్షించారు. అంతేకాదు, స్పెషల్ గా ఎడిట్ చేసిన రజనీకాంత్ పవర్ హౌస్ వీడియోను కూడా లోకేశ్ పంచుకున్నారు.



## నాతో ఏ సంబంధం లేకపోయినా...

### రాఖీ పండుగ రోజున షర్మిల భావోద్వేగం

- ప్రేమానురాగాలకు రక్షాబంధన్ ప్రతీక అన్న షర్మిల
- రాష్ట్రంలోని ప్రతి అన్న, తమ్ముడికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన షర్మిల
- వైఎస్సార్ అనే మూడక్షరాల అనుబంధాన్ని సంబంధంగా ఏర్పరుచుకున్నారని భావోద్వేగం

పెన్ పవర్ డెస్క్:అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య అనుబంధానికి, ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్ అని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల అన్నారు. రాష్ట్రంలోని ప్రతి అన్నకు, ప్రతి తమ్ముడికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని బంధాలకన్నా

వివరాలు 2లో..



## రాఖీ పండుగ అంటే కేవలం ఒక దారం కాదు

- రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్
- రాఖీ అంటే అనుబంధాల భావోద్వేగాలకు సంకేతమన్న డిప్యూటీ సీఎం
- ఆడపడుచులకు ఎప్పుడూ అండగా ఉంటానని హామీ

పెన్ పవర్ డెస్క్:రాఖీ పండుగ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కచెల్లెళ్లకు, అన్నదమ్ములకు మధ్య అనుబంధాన్ని చూపే వేడుక రాఖీ పౌర్ణమి అని ఆయన చెప్పారు. రాఖీ అంటే కేవలం ఒక దారం కాదని... అది మన మధ్య అనుబంధాలకు భావోద్వేగాల సంకేతమని పేర్కొన్నారు. మహిళలకు మేలు చేయడానికి తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యతను ఇస్తోందని పవన్ తెలిపారు.

వివరాలు 2లో..

## ఈసీ సంచలనం.. 334 రాజకీయ పార్టీలపై వేటు




- గత ఆరేళ్లుగా ఒక్క ఎన్నికలోనూ పోటీ చేయకపోవడమే కారణం
- రిజిస్టర్డ్ చిరునామాల్లోనూ కనిపించని పార్టీ కార్యాలయాలు
- ఎన్నికల వ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా ఈసీ కీలక నిర్ణయం
- తాజా చర్యతో 2,520కి తగ్గిన గుర్తింపు లేని పార్టీల సంఖ్య
- దేశంలో 6 జాతీయ, 67 రాష్ట్ర పార్టీలు ఉన్నాయని వెల్లడి

వివరాలు 2లో..

## ఢిల్లీలో భారీ వర్షాలు... గోడ కూలి 8 మంది మృతి

- ఢిల్లీలో కుండపోత వర్షం
- జైత్‌పూర్ ప్రాంతంలోని మురికివాడలో కూలిన గోడ
- ఇద్దరు చిన్నారులు సహా ఎనిమిది మంది మృతి
- భారీ వర్షాలతో స్తంభించిన జనజీవనం, ట్రాఫిక్ జామ్
- 130కి పైగా విమాన సర్వీసులు ఆలస్యం

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:దేశ రాజధాని ఢిల్లీలో కురుస్తున్న కుం డపోత వర్షాలు పెను విషాదాన్ని మిగి ల్చాయి. శనివారం ఉదయం ఆగ్నేయ ఢిల్లీలోని జైత్‌పూర్ ప్రాంతంలో ఓ గోడ కూలిపోవడంతో ఇద్దరు చిన్నా రులు, మహిళలతో సహా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు



## టీడీపీకి పట్టం కట్టేందుకు పులివెందుల ప్రజలు సిద్ధంగా ఉన్నారు

- పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ విజయం సాధిస్తుందన్న పార్థసారథి
- గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పట్ల విజన్ కనిపించలేదని విమర్శ
- పులివెందులలో చెరువులు కూడా నింపలేకపోయారని ఎద్దేవా

పెన్ పవర్ డెస్క్:పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందని మంత్రి పార్థసారథి ధీమా వ్యక్తం చేశారు. పులివెందుల ప్రజల నుంచి టీడీపీకి మంచి ఆదరణ లభిస్తోందని చెప్పారు. వైసీపీ హయాంలో అంతులేని అవినీతి, అక్రమాలు జరిగాయని... దీంతో పులివెందుల ప్రజలు టీడీపీకి పట్టం

వివరాలు 2లో..



## తవ్వేకొద్దీ ఎముకలు, పుర్రెలు బయటపడుతున్నాయి.. అది దేవస్థానమా లేక శ్మశానమా?

- కలకలం రేపుతున్న ధర్మస్థల మిస్టరీ హత్యలు
- 500 మంది అమ్మాయిలపై హత్యాచారం చేసి పూడ్చి పెట్టారన్న నారాయణ
- ట్రస్ట్ చైర్మన్, సభ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్



పెన్ పవర్ డెస్క్:ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మస్థలలో మిస్టరీ హత్యలు కలకలం కేపుతున్నాయి. ఈ అంశంపై సీపీఐ జాతీయ కార్యదర్శి

వివరాలు 2లో..

## రష్యా, ఉక్రెయిన్ మధ్య భూభాగాల మార్పిడి ఉంటుంది

- రష్యా-పుతిన్ మధ్య యుద్ధం ఆపేందుకు ట్రంప్ ప్రయత్నాలు
- పుతిన్ తో భేటీకి సిద్ధమవుతున్న ట్రంప్
- రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదురుతుందనే ఆశాభావంలో ట్రంప్



పెన్ పవర్ డెస్క్:మూడున్నరేళ్లు గడిచినా రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడలేదు. ఈ యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ తో భేటీ అయ్యేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ట్రంప్ ఒక ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందంలో భూభాగాల మార్పిడి కూడా ఉంటుందని చెప్పారు.

వివరాలు 2లో..

## చిన్నారులు, బ్రహ్మకుమారీలతో ప్రధాని మోదీ రక్షాబంధన్ వేడుకలు

- ప్రధాని అధికారిక నివాసంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు
- ప్రధాని మోదీకి రాఖీలు కట్టి ఆప్యాయత పంచిన చిన్నారులు
- పిల్లలను ఆశీర్వదించి, వారితో సరదాగా గడిపిన ప్రధాని
- వేడుకల్లో ప్రత్యేకంగా పాల్గొని రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు
- సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు ప్రధాని రాఖీ శుభాకాంక్షలు



పెన్ పవర్ డెస్క్:సోదరసోదరీ అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిన్నారుల ఆప్యాయతల మధ్య ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. శనివారం నాడు ఢిల్లీలోని తన అధికారిక నివాసం నెం.7, లోక్ కల్యాణ్ మార్గ్‌లో జరిగిన ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థులు, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ఎంతో ఉత్సాహంగా ప్రధాని మోదీకి రాఖీలు కట్టి తమ ప్రేమను చాటుకున్నారు. కొందరు చిన్నారులు ప్రధానితో కరచాలనం చేయగా, మరికొందరు ఆప్యాయంగా

వివరాలు 2లో..



## సినీ కార్మికులకు 30 శాతం వేతనంపై నేను హామీ ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం జరుగుతోంది

- ఫిలిం ఫెడరేషన్ సభ్యులతో భేటీ కాలేదని స్పష్టం చేసిన చిరంజీవి
- వేతనాల పెంపుపై ఎలాంటి హామీ ఇవ్వలేదన్న మెగాస్టార్
- తనపై వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండించిన చిరు
- ఇది పరిశ్రమ సమస్య అని, వ్యక్తిగతం కాదని వెల్లడి
- అన్ని విషయాలు ఫిలిం ఛాంబరే చర్చిస్తుందని వివరణ
- గందరగోళం సృష్టించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:టాలీవుడ్ సినీ కార్మికుల వేతనాల పెంపు అంశంలో తనపై జరుగు తున్న ప్రచారాన్ని మెగాస్టార్ చిరంజీవి తీవ్రంగా ఖండించారు. ఫిలిం ఫెడరేషన్ ప్రతినిధులతో సమావేశంలో, సినీ కార్మికులకు 30 శాతం వేతనాలు పెంపుపై తాను హామీ ఇచ్చినట్టు వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రేవంత్ రెడ్డి తేల్చేశారా? ఇక కేసీఆర్ బిందాస్ గా ఉండొచ్చా?

ఎన్నికలలో సెంటిమెంట్ కు అవకాశం ఇవ్వకూడదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుంది. అందుకే కేసీఆర్ లాంటి వ్యక్తిని అరెస్ట్ చేయడం అనవసరమని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు నిజమేనని, అందుకు కేసీఆర్ కారణమని జస్టిస్ పినాకీచంద్రఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికపై త్వరలో అసెంబ్లీలో చర్చ జరగనుంది. అయితే చర్చ తర్వాత క్రిమినల్ చర్యలకు దిగుతారని అందరూ భావిస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అందుకు సిద్ధంగా లేరని కనపడుతుంది. కేసీఆర్ పై తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని ప్రజల్లోకి బలంగా వెళ్లడం వల్ల పార్టీకి భవిష్యత్ లో నష్టమని ఆయన భావిస్తున్నారు.

**సానుభూతి వస్తుందని...**

చట్టప్రకారమే చర్యలు తీసుకున్నప్పటికీ కేసీఆర్ కు ఉన్న క్రేజ్, వయసు వంటి వాటితో ఆయనను కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై అరెస్ట్ చేస్తే పుష్కలంగా సానుభూతి లభిస్తుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ స్థాయిలో కూడా ఇదే విషయాన్ని రేవంత్ రెడ్డికి స్పష్టం చేసినట్లు సమాచారం. కేసీఆర్ ను అరెస్ట్ చేయడం వల్ల ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువగా ఉంటుందని భావించి ఆ ఆలోచన విరమించుకున్నారని తెలిసింది. అందుకే తాజాగా ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇందుకు అద్దంపడుతున్నాయి. గత ఎన్నికల్లో ఓడిపోయి కేసీఆర్ ఇప్పటికే అరెస్ట్ అయ్యారని, ఆయన ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో శిక్ష అనుభవిస్తున్నారని చెప్పడం వెనక కేసీఆర్ అరెస్ట్ ఉండదని తేల్చేసినట్లయింది.

**మిగిలిన వారి కోసం...**

అయితే ఇదే సమయంలో కేసీఆర్ ను అరెస్ట్ చేయకపోయినా ఆయన కుమారుడు కేటీఆర్ ను ఫోన్ ట్యాపింగ్, లేదా ఫార్ములా ఈ రేసు కేసులో అరెస్ట్ చేసే అవకాశాలున్నాయంటున్నారు. అలాగే మాజీ మంత్రి హరీశ్ రావును కూడా అరెస్ట్ చేయవచ్చని అంటున్నారు. కేసీఆర్ కు కుడి భుజంగా ఉన్న నేతలపైనే రేవంత్ లక్ష్యంగా చేసుకున్నట్లు కనపడుతుంది. అంతే తప్ప కేసీఆర్ కాదని స్పష్టమయిందని రాజకీయ విశ్లేషకులు సయితం అంగీకరిస్తున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ లో కుటుంబ వివాదాలు ఊపందుకున్న సమయంలో తాను అరెస్ట్ చేసి వారిని కలపడంతో పాటు అవి మరుగున పడిపోయే ఛాన్స్ ఇవ్వకపోవడం మంచిదన్న అభిప్రాయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చినట్లు తెలిసింది. మరి చివరకు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# ఒక కప్పు అరకు కాఫీని కొట్టేది ఇంకేదీ లేదు

- మొదటి పేజీ తరువాయి

ఈ ప్రాంతాలు కలుషితమయ్యాయని, కానీ తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఎక్కడా గంజాయి మాట వినపడకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.ఆదివాసీల సంపూర్ణ అభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని చంద్రబాబు ఉద్ఘాటించారు. గిరిజనుల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇందులో భాగంగా రూ.482 కోట్ల వ్యయంతో ఏజెన్సీ ప్రాంతాల్లో ఐదు మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మిస్తున్నామని తెలిపారు. డోలీ మోతలు లేని సమాజం కోసం 122 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశామని, గర్భిణీలకు ప్రత్యేక పోషకాహార ప్యాకేజీలు అందిస్తున్నామని వివరించారు. ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన కింద విశాఖ జిల్లా పరిధిలోని గిరిజనులకు 54 వేల ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

గిరిజన ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామని, అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలను టూరిజం క్లస్టర్లుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. స్థానికంగా యువతకు ఉపాధి కల్పించేందుకు 1000 హోం స్టేల ఏర్పాటుకు ఆర్థికంగా అండగా నిలుస్తామని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణంతో రవాణా కష్టాలు తీరుస్తామని, ఇప్పటికే రూ.8,570 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

ఆదివాసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కట్టుబడి ఉన్నామని, 'తల్లికి వందనం' పథకం ద్వారా 4.86 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.642 కోట్లు జమ చేశామని గుర్తుచేశారు. రద్దయిన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల

ద్వారా స్థానిక గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నెలాఖరులోగా మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారు. అంతకుముందు, వంజంగిలో మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న చంద్రబాబు, ఆలయ అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కాఫీ తోటలను పరిశీలించి, గిరిజన సంప్రదాయ నృత్యాలను తిలకించారు.

# ఈసీ సంచలనం.. 334 రాజకీయ పార్టీలపై వేటు

దేశంలోని రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన దిశగా కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. గత ఆరేళ్లుగా కనీసం ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయని, క్రియారహితంగా ఉన్న 334 రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తున్నట్లు శనివారం అధికారికంగా ప్రకటించింది. కేవలం కాగితాలకే పరిమితమైన ఈ పార్టీలపై వేటు వేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచాలని ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది.

ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, రిజిస్టర్ అయిన పార్టీలు క్రమం తప్పకుండా ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే, 2019 నుంచి ఇప్పటివరకు ఈ 334 పార్టీలు ఏ ఎన్నికలోనూ తమ అభ్యర్థులను నిలబెట్టలేదు. అంతేకాకుండా, ఈ పార్టీలు రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చిన చిరునామాలలో వాటి కార్యాలయాలు భౌతికంగా లేవని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందని ఈసీ స్పష్టం చేసింది. ఈ రెండు కీలక నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకే వాటి గుర్తింపును రద్దు చేసినట్లు వివరించింది. ఈ ప్రక్షాళన చర్యకు ముందు దేశంలో మొత్తం 2,854 రిజిస్టర్డ్ గుర్తింపు లేని పార్టీలు ఉండేవి. తాజా నిర్ణయంతో 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా, ప్రస్తుతం వాటి సంఖ్య 2,520కి తగ్గింది. ఈ చర్య దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నమోదైన పార్టీలకు వర్తిస్తుంది.

అయితే, ఈ నిర్ణయం కేవలం గుర్తింపు లేని, క్రియారహితంగా ఉన్న పార్టీలకు మాత్రమే వర్తిస్తుందని ఈసీ తెలిపింది. ప్రస్తుతం దేశంలో చురుకుగా ఉన్న 6 జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర స్థాయి పార్టీల కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. ఎన్నికల వ్యవస్థలో జవాబుదారీతనం పెంచేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలు కొనసాగుతాయని ఎన్నికల సంఘం వర్గాలు సూచించాయి.

# ఢిల్లీలో భారీ వర్షాలు... గోడ కూలి 8 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

నెలకొన్నాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, జైత్‌పూర్‌లోని హరి నగర్ మురికివాడలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి అక్కడి ఓ ఆలయం సమీపంలోని గోడ పూర్తిగా నానిపోయింది. ఉదయం ఒక్కసారిగా పెద్ద శబ్దంతో గోడ కూలిపోవడంతో సమీపంలో నివసిస్తున్న వారు శిథిలాల కింద చిక్కుకుపోయారు. మృతులను ముట్టు అలీ (45), రబీబుల్ (30), షబీబుల్ (30), రుబీనా (25), డాలీ (25), హషిబుల్, రుఖ్సానా (6), హసీనా (7)గా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, మార్గమధ్యంలోనే వారు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పాత ఇనుము వ్యాపారులు నివసించే ఈ మురికివాడలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు.

**స్తంభించిన జనజీవనం, విమానాలు ఆలస్యం**

భారీ వర్షాల కారణంగా ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో జనజీవనం పూర్తిగా స్తంభించింది. రాఖీ పండుగ రద్దీకి తోడు వర్షం కూడా తోడవడంతో పలు ప్రధాన రహదారులపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. మధుర రోడ్, కన్నాట్ ప్లేస్ సహా అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి.

వర్షం ప్రభావం విమాన సర్వీసులపైనా పడింది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించాల్సిన 130కి పైగా

విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఫ్లైట్‌రాడార్ డేటా వెల్లడించింది. ఇండిగో, స్పైస్‌జెట్, ఎయిర్ ఇండియా వంటి విమానయాన సంస్థలు ప్రయాణికులకు సూచనలు జారీ చేశాయి. ప్రయాణానికి ముందు విమాన స్టేటస్ చెక్ చేసుకోవాలని, తగినంత సమయంతో విమానాశ్రయానికి చేరుకోవాలని ఎక్స్ వేదికగా కోరాయి.

ఇదిలా ఉండగా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి రెయిన్ అలర్ట్ ప్రకటించింది. ఉరుములు, మెరుపులతో కూడిన ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని సూచించింది.

# సినీ కార్మికులకు 30 శాతం వేతనంపై నేను హామీ ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం జరుగుతోంది

- మొదటి పేజీ తరువాయి

ఫిలిం ఫెడరేషన్‌కు చెందిన కొందరు సభ్యులు తనను కలిశారనీ... వారి డిమాండ్లకు తాను అంగీకరించి, షూటింగ్స్ త్వరలో ప్రారంభిస్తానని హామీ ఇచ్చాననీ... మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని చిరంజీవి తన ప్రకటనలో తెలిపారు. "నేను ఫెడరేషన్ నుంచి ఎవరినీ కలవలేదు. అసలు వాస్తవాలు వెల్లడించడానికే ఈ ప్రకటన చేస్తున్నాను" అని ఆయన స్పష్టం చేశారు.

ఇది మొత్తం పరిశ్రమకు సంబంధించిన సమస్య అని, ఏ ఒక్క వ్యక్తి ఏకపక్షంగా హామీలు ఇచ్చి పరిష్కరించలేరని ఆయన అభిప్రాయపడ్డారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఫిలిం ఛాంబర్ అత్యున్నత సంస్థ అని, ఆ సంస్థ మాత్రమే కార్మిక సంఘాలతో, ఇతర భాగస్వాములతో చర్చలు జరిపి న్యాయమైన పరిష్కారం కనుగొంటుందని చిరంజీవి వివరించారు.

అలాంటి పరిష్కారం లభించే వరకు ఇలాంటి నిరాధారమైన, దురుద్దేశపూర్వకమైన ఆరోపణలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారు. పరిశ్రమలో గందరగోళం సృష్టించే ఇలాంటి కథనాలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చిరంజీవి తన ప్రకటనలో తేల్చిచెప్పారు.

# చిన్నారులు, బ్రహ్మకుమారీలతో ప్రధాని మోదీ రక్షాబంధన్ వేడుకలు

- మొదటి పేజీ తరువాయి

ఆలింగనం చేసుకున్నారు. ఇంకొందరు ఆయన చెంపపై ముద్దులు పెట్టి తమ అభిమానాన్ని వ్యక్తపరిచారు. చిన్నారుల ఆప్యాయతకు ప్రధాని మోదీ కూడా అంతే ప్రేమగా స్పందించారు. వారిని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా పలకరించి, ఆశీస్సులు అందించారు. ప్రధాని చుట్టూ చిన్నారులు సందడి చేస్తున్న చిత్రాలను ప్రధానమంత్రి కార్యాలయం విడుదల చేసింది.ఈ వేడుకల్లో బ్రహ్మకుమారీలు కూడా పాల్గొన్నారు. పలువురు బ్రహ్మకుమారీలు ప్రధానికి పవిత్రమైన రాఖీని కట్టి శుభాకాంక్షలు తెలిపారు. వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.అంతకుముందు, ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా దేశ ప్రజలందరికీ రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. "రక్షా బంధన్ ప్రత్యేక సందర్భంలో దేశ ప్రజలందరికీ నా శుభాకాంక్షలు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. శ్రావణ మాసంలోని పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండుగ, సోదర సోదరీమణుల మధ్య ఉండే పవిత్ర బంధాన్ని గౌరవిస్తుంది.

# తవ్వేకొద్దీ ఎముకలు, పుర్రెలు బయటపడుతున్నాయి.. అది దేవస్థానమా లేక శ్మశానమా?

- మొదటి పేజీ తరువాయి

నారాయణ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దాదాపు 500 మంది అమ్మాయిలపై లైంగిక దాడులు చేసి, హత్య చేసి పూడ్చి పెట్టారని ఆయన ఆరోపించారు. ధర్మస్థల ట్రస్ట్ ఛైర్మన్, సభ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

ధర్మస్థల ట్రస్ట్ ఒక కుటుంబం చేతిలో ఉందని నారాయణ తెలిపారు. ట్రస్ట్ కు ప్రతి ఏడాది రూ. 100 కోట్ల ఆదాయం వస్తుందని చెప్పారు. ట్రస్ట్ ను ఎండోమెంట్ విభాగం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. 500 మందిపై హత్యాచారం చేసి పూడ్చిపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తవ్వేకొద్దీ ఎముకలు, పుర్రెలు బయటపడుతున్నాయని చెప్పారు. అది దేవస్థానమా లేక శ్మశానమా? అని ప్రశ్నించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి సిట్ వేశారని... అదే వేరే ప్రభుత్వం ఉంటే అసలు ఈ విషయం బయటకు వచ్చేది కాదని అన్నారు.

# నాతో ఏ సంబంధం లేకపోయినా...

- మొదటి పేజీ తరువాయి

రక్త సంబంధం గొప్పదని... తనతో రక్త సంబంధం లేకపోయినా... వైఎస్సార్ అనే మూడక్షరాల అనుబంధాన్ని సంబంధంగా ఏర్పరుచుకుని తనను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ప్రతి అన్న, ప్రతి తమ్ముడు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో సుఖంగా ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు.

# రాఖీ పండుగ అంటే కేవలం ఒక దారం కాదు

- మొదటి పేజీ తరువాయి

తల్లికి వందనం, దీపం-2 పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఆగస్ట్ 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. ప్రజాజీవితంలో తాను వేసే అడుగుల్లో ఆడపడుచులకు ఎప్పుడూ అండగా నిలుస్తానని చెప్పుకొచ్చారు. తాను ఎప్పుడూ మహిళల అభివృద్ధి కోసం ఆలోచిస్తుంటానని చెప్పారు.

# టీడీపీకి పట్టం కట్టేందుకు పులివెందుల ప్రజలు సిద్ధంగా ఉన్నారు

- మొదటి పేజీ తరువాయి

కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పట్ల విజన్ కనిపించలేదని... బటన్ నొక్కాం, పని అయిపోయింది అనుకున్నారని పార్థసారథి ఎద్దేవా చేశారు. రైతు భరోసా ఇచ్చామని చెప్పి రైతులను మోసం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించలేదని విమర్శించారు. జగన్ తన సొంత నియోజకవర్గం పులివెందులలో కూడా చెరువులు నింపలేకపోయారని ఎద్దేవా చేశారు. పులివెందులలో గృహ నిర్మాణం కూడా దారుణంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాయలసీమలో స్టీల్ ప్లాంట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని చెప్పారు.

# రష్యా, ఉక్రెయిన్ మధ్య భూభాగాల మార్పిడి ఉంటుంది

- మొదటి పేజీ తరువాయి

తన 'ట్రూత్ సోషల్' ఖాతా ద్వారా ట్రంప్ స్పందిస్తూ... రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం కుదురుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఒప్పందంలో భాగంగా కొన్ని భూభాగాలు వెనక్కి తీసుకోవడం, కొన్ని భూభాగాలు మార్చుకోవడం జరుగుతుందని చెప్పారు. అయితే, ఏయే భూభాగాలు అనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు.

వాస్తవానికి ఈనెల 15న అలస్కా వేదికగా పుతిన్ తో భేటీ కానున్నట్టు ట్రంప్ తొలుత ప్రకటించారు. అయితే, దీనిపై రష్యా నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో, తొలుత పుతిన్ తో ద్వైపాక్షిక భేటీ జరిపి కాల్పుల విరమణ ఒప్పందానికి ఒప్పించాలని ట్రంప్ భావిస్తున్నట్టు సమాచారం.

# కోర్ట్ ఆఫ్ వార్డ్స్ కింద లక్షల కోట్ల ఆదాయం వస్తుంది: గోనె ప్రకాశ్ రావు



తెలంగాణలో కోర్ట్ ఆఫ్ వార్డ్స్ కింద రాష్ట్ర ప్రభుత్వానికి లక్షల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు అన్నారు. రాష్ట్రంలో ఆరు రాజ కుటుంబాల ఆస్తులు, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన ఆస్తులు ప్రైవేట్ వారి చేతుల్లో ఉన్నాయని ఆయన తెలిపారు. బ్రిటీష్ చట్టం కాబట్టి దీనిపై ఎవరూ ఏమీ చేయలేకపోతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టి ల్యాండ్ క్రూజర్లు, ఇన్నోవా కార్లపై మాత్రమే ఉందని... ప్రతి మంత్రి హెలికాప్టర్ లో తిరగాలని ప్లాన్ చూస్తున్నారని... తాను మాత్రం ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చాలని చూస్తున్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్ మెంట్ ను తాను కోరానని... వారిని కలిసి అన్ని వివరాలను వివరిస్తానని గోనె చెప్పారు. ఏఐసీసీ పెద్దలకు కూడా తన వద్ద ఉన్న వివరాలను అందిస్తానని తెలిపారు. మరో రెండు రోజుల్లో సీనియర్ నేత జానారెడ్డిని కలుస్తానని... ఆ ఆస్తులను కాపాడాలని జానారెడ్డిని కోరుతానని చెప్పారు. ఇదే విషయంపై గతంలో అడ్వొకేట్ జనరల్ తో జానారెడ్డి మాట్లాడారని తెలిపారు. కోర్ట్ ఆఫ్ వార్డ్స్ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని చెప్పారు. ఆ ఆదాయాన్ని సమకూర్చుకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేసుకోవచ్చని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు.

# అధికారులు కదలరు.. సమస్యలు తీరవు



ఏలూరు ఆగస్టు 9 పెన్ పవర్: పెదపాడు మండలం కొత్త ముప్పర్రు గ్రామంలో ప్రజలు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి సమస్యలు, వెలగని దీపాల సమస్యలతో ఆ ప్రాంతవాసులు ఇబ్బందులు పడుతున్నారు. పదేళ్లలో ఈ గ్రామంలో నివాస గృహాలు ఎక్కువగా వెలి సాయి. పెరిగిన జనాభాకు తగ్గట్టుగా అధికారులు కనీస సౌకర్యాలు కల్పించలేదు. జలజీవన్ పథకంలో భాగంగా ఈ గ్రామంలో చాలామంది కుటుంబాలకు ఇంటింటికి కులాయి కనెక్షన్లు అందరిని ద్రాక్షలా మిగిలాయి. గృహ అవసరాలకు కొళాయిలు రానప్పుడు తాగునీటికి ఈ బావిలో నీటిని వినియోగిస్తున్నామని, ఈ బావి కనీసం క్లోరినేషన్ కూడా పంచాయతీ అధికారులు చేయడం లేదని, ఏళ్లుగా ఈ నీటినే వినియోగించి చర్మ సంబంధిత రోగాలకు గురవుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. కనీసం బావికి గ్రిల్ కూడా అమర్చడంలో పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని, పలుమార్లు పంచాయతీ సిబ్బందికి వినతి పత్రాలు ఇచ్చినా అవి బుట్ట దాఖలు చేస్తున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో మూడు వేలకు పైగా జనాభా ఉంది. రెండు వేలకు పైగా కుటుంబాలు ఉన్నాయి. కొందరు నివాసితులు తమ సొంత ఖర్చులతో చిన్న పాటి సైడ్ కాలువలను ఏర్పాటు చేసుకొని ఇళ్లల్లో వర్షపు నీరు బయటకు పంపుతున్నారు. వీటిని శుభ్రం చేయించని కారణంగా దోమల వ్యాప్తి చెందుతున్నాయని ఆ ప్రాంత వాసులు చెబుతున్నారు. అధికారులు ఎప్పటికైనా స్పందించి గ్రామంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 09:**సీతానగరం మండలంలోని బొబ్బిలంక రాపాక సింగవరం వంగలపూడి సీతానగరం శెట్టిబలిజిపేట తదితర గ్రామాల్లో అక్రమంగా నాటు సారా రవాణా జోరుగా సాగుతుంది. సారాకు బానిసై జనం అటు జేబులను ఇటు ఆరోగ్యాన్ని గుల్ల చేసుకుంటున్నారు, అధికారుల అమ్యామాలతో సారా వ్యాపారం మళ్లీ ఊపందుకుంటున్న ప్రజల ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. కొన్ని ప్రాంతాలలో నాటు సారా దొరకపోవడంతో మండలంలోని పలు గ్రామాల్లో విచ్చలవిడిగా నాటు సారా వ్యాపారం సక్రమంగా సాగుతూ ఉండడంతో ఈ కల్తీ సారా తో కొందరు ఆసుపత్రి పాలవుతుంటే ఇంకొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు సారా నిర్మూలించాలంటూ పలు గ్రామాల సర్పంచులు నాటుసారాతమ గ్రామాల్లో ఏరులై పారుతున్న సంబంధిత శాఖ అధికారులకు అనేకసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం లేదని సారా బారిన పడి అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని తెలిపిన వారిపై ఏ విధమైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, రాత్రిపగలు అనే తేడా లేకుండా కల్తీ నాటు సారా ఏరులై పారుతోందని పేదవారు నాటు సారా వైపు మొగ్గు చూపడంతో తమ ఆరోగ్యాలు క్షీణించుకోవడంతో వైద్యం చేయించుకోలేక చివరికి తమ ప్రాణాలు కోల్పోతున్నారని పలువురు మహిళలు వాపోతున్నారు. గతంలో మారుమూల గ్రామాలకి పరిమితమైనా నాటు సారా ఇప్పుడు ప్రధానంగా సీతానగరం మండల కేంద్రంలో జోరుగానే సాగుతున్నాయి. అధికారికి ఎక్కడ ఎటువంటి సారా వ్యాపారం నడుస్తున్న అధికారికి తెలియజేసిన సిబ్బంది సారా వ్యాపారులకు సహకరించడం పై మహిళలు సైతం ప్రతిపక్షాలు ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. అధికారులు సారా వ్యాపారం పట్టడి చేసేందుకు వేసే ప్రతి మూమెంట్ ఎలా లీక్ అవుతుందో ఇక అధికారులకే అర్థం చేసుకోవాలి. ఏది ఏమైనా ఉన్నతాధికారులు చలవచేసి ప్రతి గ్రామంలోని సారాను కట్టడి చేసే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సారా వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ప్రజా సంఘాలు మహిళలు కోరుతున్నారు,

## అధికారుల నిర్లక్ష్యం అక్రమార్కులకు అవకాశం

## పుట్టగొడుగుల్లా నాటు సారా స్థావరాలు



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# రాఖీ పండుగ శుభాకాంక్షలు - రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు





**కాకినాడ, ఆగస్టు 9 పెన్ పవర్**

అన్నా-చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా, "నీ కోసం నేనున్నాను" అనే భరోసాను అందించే శుభసందర్భమే రాఖీ పర్వదినమని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు.శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా కాకినాడ ఎంపీ కార్యాలయంలో పండుగను ఘనంగా జరుపుకున్నారు. రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తి దంపతులు కార్యాలయానికి విచ్చేసి, అనంతలక్ష్మి ఎంపీ సానా సతీష్ బాబుకు రాఖీ కట్టారు. అనంతరం ఎంపీ వారిని సత్కరించారు.అలాగే ఎంఎల్సీ కర్రీ పద్మశ్రీ, క్రిస్టియన్ సిస్టర్స్, పలువురు మహిళలు, బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయానికి చెందిన సోదరీమణులు కూడా రాఖీ కట్టి, రక్షాబంధన్ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. వారికి ఎంపీ సానా సతీష్ బాబు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మీ అందరికీ నేను అన్నగా ఎల్లప్పుడూ రక్షణ కల్పించడం, బాధ్యత వహించడం నా కర్తవ్యం" అని పేర్కొన్నారు.

# గ్రామ పంచాయతీల పరిధిలో పన్ను ఎగవేత దారులకు చెక్..!



**ఏలూరు ఆగస్టు 9 పెన్ పవర్ :** దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం వట్లూరు గ్రామంలో గత పది ఏళ్లలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారితో శివారు కాలనీలు భారీగా పెరిగాయి. అయినా ఆస్తి పన్నుల్లో ఎలాంటి తేడా లేదు. తాజాగా ప్రభుత్వం పంచాయితీ పరిధిలో మొత్తం ఎన్ని గృహాలు ఉన్నాయో గుర్తించారు. ప్రస్తుతానికి రూ 20 లక్షలు వరకు ఆదాయం సమకూరనుంది. ప్రభుత్వ ఆదేశాలతో రెవెన్యూ, సచివాలయ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరుగుతోంది. స్వర్ణ పంచాయితీ సేకరణ పూర్తి అయితే మరింత పెరగనుందని అధికారులు చెబుతున్నారు. పంచాయతీ పరిధిలో కొందరు కొత్తగా నివాస గృహాలు, వ్యాపార సంస్థలు దీర్ఘకాలంగా పన్నులు కట్టడం లేదని తేలింది. ఒక కళ్యాణ మండపం నిర్వహకులు కేవలం రూ.40 వేలు పన్ను చెల్లిస్తుండగా డ్రైవ్ లో పరిశీలించగా రూ. లక్షగా గుర్తించారు. సాధారణంగా యజమానులు వాళ్ళంతట వారు వచ్చి పన్ను వేయాలని అర్జీ ఇచ్చి ఎంతో కొంత ముట్టజెప్పితేనే గతంలో కదలిక ఉండేది. పన్ను వేసే సమయంలో నివాస గృహాలుగా ఉన్నవి తరువాత వాణిజ్య అవసరాలకు వినియోగించేవారు. వీటిని గుర్తించి లోపాలు సరి చేయాల్సిన సిబ్బంది పట్టించుకోకపోవడంతో ఆశించిన స్థాయిలో ఆదాయం సమకూరడం లేదు. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లోపాలను సరి చేస్తున్నారు. డ్రైవ్ పూర్తి అయితే మరో రూ. 10 లక్షలు ఆదాయం పెరగవచ్చని చెబుతున్నారు.

# ఏపీ నిట్లో ఏం జరుగుతోంది...?

- నాలుగేళ్లుగా మీడియాకు నిషేధాజ్ఞలు
- స్నాతకోత్సవానికి ప్రెస్ కు నో ఎంట్రీ
- నిషేధాజ్ఞలపై ఎంపీ పాక ఆగ్రహం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు 9:**ఆంధ్రప్రదేశ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తాడేపల్లిగూ డెంలో ఏం జరుగుతుందో తెలియకుండా ఉంది. ఏడేళ్ల క్రితం పోరాడి సాధించుకున్న ఏపీ నిట్ లో నిషేధాజ్ఞలు అమలు చేయడం పట్ల సర్వ త్రా విమర్శలు ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. అయినా ఈ విద్యాసంస్థలు పనిచేస్తున్న పరిపాలన అధికారులకు చీమకుట్టినట్లు కూడా అనిపించడం లేదు. ఈ విద్యా సంస్థ తాడేపల్లిగూడెంలో కి రావడానికి ఇక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు తీవ్రంగా కృషి చేశారు అంతేకాకుండా స్వర్గీయ మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు పూర్తి సహాయ సహకారాలతో అప్పటి కేంద్ర ప్రభుత్వంతో పోరాడి ఈ కేంద్ర విద్యా సంస్థను ఇక్కడ కు తీసుకొచ్చారు. ఈ విద్యాసంస్థను తాడేపల్లిగూడెం తీసుకురావడానికి తీవ్ర ఒత్తిళ్ళ నేపథ్యంలో ఇక్కడకు వచ్చింది. అప్పట్లో దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న మాణిక్యాలరావు ఒకానొక సందర్భంలో ఏపీ నిట్ తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేయకపోతే తాను తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని కూడా అల్టిమేటం జారీ చేశారు. దీంతో అప్పటి కేంద్ర మంత్రి కేంద్రంలో ఉన్న మంత్రిత్వ శాఖ ఈయన డిమాండ్ ను అంగీకరించి తాడేపల్లిగూడెంలో జాతీయ సాంకేతిక విద్యాసంస్థలు మంజూరు చేసి కోట్లాది రూపాయలు కేటాయించింది. కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న నిట్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను సైతం పక్కనపెట్టి తన ఇష్టానుసారంగా నిట్ అధికారులు నడుస్తున్నారనేది ఆరోపణ. అంతేకాకుండా ఈ విద్యాసంస్థలు ఏ కార్యక్రమం జరిగిన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన మంత్రిత్వ శాఖ గాని అధికారులు గాని ఆహ్వానించిన సందర్భాలు లేవు. ఈ విద్యాసంస్థలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు గాని విద్యాసంస్థకు చెందిన మంచి చెడులు గాని బహిర్గతం చేసిన సంఘటనలు కూడా లేవు. అయితే ఈ విద్యాసంస్థలో విద్యార్థుల ప్రగతి ఇతర సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన విషయాలు కూడా మీడియాకు తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మీడియా అనేది ఆ విద్యాసంస్థ ప్రాంగణంలోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ విద్యాసంస్థలోకి చీమ కూడా వెళ్లకుండా కాంట్రాక్టు ప్రాతిపదికన సెక్యూరిటీని నియమించుకుని జాతీయ విద్యా సంస్థను పరిపాలన అధికారులు పాలన సాగిస్తున్నారు. గతంలో ప్రమాదాలు జరిగినా ఎవరికీ తెలియకుండా తమ పని చేశారు. ఇన్ని జరుగుతున్నా మీడియా కు అనుమతి లేదని నిట్ అధికారులు చెప్పడం సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. ఈ విద్యాసంస్థలో జరిగే కార్యక్రమాలు తూతూ మంత్రంగా పత్రికలకు సమాచారం అందించి చేతులు దులుపుకుంటున్నారు. ఇదిలా ఉండగా శనివారం జరిగిన స్నాతకోత్సవానికి మీడియాకు ప్రవేశం లేదంటూ సమాచారం అందించారు నిట్ అధికారులు. తామే ఈ స్నాతకోత్సవానికి సంబంధించిన పూర్తి సమాచారం అందిస్తామని మీడియా మాత్రం నిట్ ప్రాంగణంలోనికి రావడానికి వీల్లేదని నిషేధాజ్ఞలు సిబ్బందితో సమాచారం అందించారు. అయితే ఈ స్నాతకోత్సవానికి ఆహ్వానితుడిగా పిలవబడిన రాజ్యసభ సభ్యులు, బిజెపి క్రమశిక్షణ సంఘ రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది పాకా వెంకట సత్యనారాయణ మాత్రం ఏపీ నిట్ లో నిషేధాజ్ఞలు విధించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై మానవ వనరుల మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

**(డైరెక్టర్ లేరు.. పదోన్నతులు లేవు.. రేపటి సంచికలో)**

# ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు





**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 9:**ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివాసి ఉద్యోగులు ఉపాధ్యాయులు ఆదివాసి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ నాయకులు మాజీ సర్పంచ్ కుంజం వెంకటేశ్వర్లు దొర అధ్యక్షత వహించగా ఆదివాసి ప్రజాప్రతినిధులు ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం, వైస్ ఎంపీపీ కే గంగాదేవి ,స్థానిక సర్పంచ్ కలుముల అక్కమ్మ, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ,మాజీ ఎంపీటీసీ కే బుల్లియమ్మ, సర్పంచులు పాత రవణమ్మ ,రామలక్ష్మి, తమ్మన్నదొర, బీజేపీ మండల అధ్యక్షురాలు నీలాలమ్మ, నాయకులు పోతురాజు దొర , ఎంపీడీవో లక్ష్మణరావు, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంఈఓ మల్లేశ్వరరావు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు వి రాజేంద్రప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, పిడి తిరుపతిరావు , ఉపాధ్యాయుల సత్యనారాయణ, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం వరలక్ష్మి, డిప్యూటీ వార్డెన్ లావణ్య తదితరులు పాల్గొన్నారు. ఆదివాసి నాయకులు కే రాంబాబు, ఏ రాంబాబు దీనికి నాయకత్వం వహించారు. సంఘం నాయకులు ఉపాధ్యాయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్న త పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి ప్రదర్శనలు ఎంతోగానో ఆకట్టుకున్నాయి. తొలిత ఆదివాసీ నాయకులు బిర్సా ముండా చిత్రపటానికి జ్యోతి ప్రజ్వల్వన చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆదివాసి జెండాను స్థానిక సర్పంచ్ కలుముల అక్కమ్మ ఆవిష్కరించారు. అల్లూరి విగ్రహానికి తాసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో లక్ష్మణరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఆదివాసి చట్టాలు హక్కులు కాపాడుకునేందుకు సాంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షణకు ప్రతి ఆదివాసి బిడ్డ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివాసి పెద్దలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు ,యువకులు పాల్గొన్నారు.





### ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు...





**ఎటపాక, పెన్ పవర్,ఆగస్టు 09:**ఎటపాక మండల పరిధిలోని ఎటపాక, లక్ష్మీపురం, తునికి చెరువు, పట్టుచీర, తాటి ఆకుల గూడెం, పలు ఆదివాసి గ్రామాలలో ఆదివాసీ నాయకులు ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు, ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివాసి నాయకుల చిత్రపుటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించాడు, కార్యక్రమాల ఉద్దేశించి పలువురు నాయకులు మాట్లాడుతూ....

1982 లో జెనివాలో జరిగిన మొదటి ఐక్యరాత సమితి సమావేశానికి గుర్తుగా ఈ తేదీని ఎంచుకొని ఆదివాసి సమస్యల హక్కుల గురించి అవగాహన పెంచడం కాపాడడం కోసం ఆదివాసి సంస్కృతి బాషా సంప్రదాయాలు ఆచారాలను పరిరక్షించిన అవసరం ప్రపంచవ్యాప్తంగా ఆదివాసుల సమస్యలు పరిష్కరించడానికి అంతర్జాతీయ సహాయం ప్రోత్సహించడం ప్రపంచ ఆదివాసి సమస్యలను పరిష్కరించడం కొరకు 1994 లో ఆగస్టు 9 ఆదివాసి ప్రపంచ దినోత్సవం ఏర్పాటు చేశారని,

కొమరం భీం స్ఫూర్తితో ఆదివాసి చట్టాలు హక్కులు జీవన సంస్కృతిసంప్రదాయాలు పరిరక్షించాలని ప్రతి ఒక్కరు కోయ భాష మాట్లాడే విధంగా కృషి చేయాలని కోరుతూ ఆదివాసిగూడే లో చైతన్యంతో మన హక్కులు మన జీవో ప్రత్యేక చట్టాల గురించి ప్రతి ఒక్కరు మన భాష మన యాస మన సంస్కృతి చదువు మనకు ఆయుధమని తెలియజేస్తే ఈ కార్యక్రమంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల ఆదివాసీ నాయకులు , ఆదివాసి సంఘాలు పాల్గొన్నాయి..

## శ్రీ జగన్మోహిని కేశవ & గోపాల స్వామి వారి శ్రవణా నక్షత్ర మాస కళ్యాణం వైభవంగా

- అత్యధిక సంఖ్యలో పూజా కార్యక్రమం ఉన్న భక్తులు





**ఆత్రేయపురం,పెన్ పవర్ ఆగస్టు 9:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శ్రీ జగన్మోహిని కేశవ %డ% గోపాల స్వామి వారి ఆలయ సన్నిధిలో శనివారం శ్రవణా నక్షత్ర మాస కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఆలయ ప్రాంగణం భక్తుల సందడి, మంగళవాద్య నినాదాలతో కళకళలాడింది.

పవిత్ర వేడుకలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి వి. వెంకటరమణమూర్తి పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఆలయ నిర్వాహకుల సమాచారం ప్రకారం, తదుపరి మాస కళ్యాణం సెప్టెంబర్ 5, 2025న జరగనుంది. వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, బదిలీ, పదోన్నతి, విదేశీ యానం, ఆరోగ్యం, వ్యాపారం వంటి కోరికల కోసం ఈ పుణ్యకార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు.

భక్తులు o91 99113 34733 నంబరుకు సంప్రదించి రూ. 750/- రుసుము ఆన్లైన్ ద్వారా చెల్లించి పూజలో పాల్గొనవచ్చు. పాల్గొన్న వారికి ప్రసాదం పోస్టు ద్వారా పంపబడుతుందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి వి వెంకట రమణ తెలిపారు.

### చోడవరం పంచాయతీలో మెడికల్ క్యాంపు ఏర్పాటు...



**ఎటపాక ,పెన్ పవర్,ఆగస్టు 09:**ఎటపాక మండల పరిధిలోని ఎర్రగుంటపాడు గ్రామంలో శనివారం డాక్టర్ విష్ణు ప్రియ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు, హెల్త్ క్యాంపు ముఖ్య ఉద్దేశం వర్షాకాలం సీజన్ లో మారుమూల గ్రామాలలో వ్యాధుల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా హెల్త్ క్యాంపులు చేపడుతున్నామని ఇందులో భాగంగానే ఇంటింటికి ఆరోగ్య సిబ్బందితో సర్వే నిర్వహించామనీ,దోమల నివారణకు యాంటీ లార్వా పిచికారీ చేపట్టామని తెలిపారు, ఈ కార్యక్రమంలో సత్యవాణి, దుర్గ,రమణ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యం స్వామికి పూజలు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఆగస్టు 9 :** శ్రీ వల్లి సేన సుబ్రహ్మణ్యం స్వామి విగ్రహాన్ని జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రధాన జాతీయ రహదారి నుండి స్థానిక రామాలయం లో కి మార్చడం జరిగింది. శనివారం శుభదినం కావడంతో విగ్రహాన్ని తరలించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్, గీత మాధురి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ జనార్దన్ రావు, సుబ్రహ్మణ్యం, శర్మ ,భక్తులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆన్లైన్ లోన్ యాప్స్ కు బలైన జన సైనికుడు




**ఎటపాక, పెన్ పవర్, ఆగస్టు 09:**ఎటపాక మండలం సీతంపేట గ్రామంలో జనసేన పార్టీ నాయకుడు ఎస్కే సాయి ఆన్లైన్లో లోన్లు తీసుకుని కట్టలేక వారి యొక్క వేధింపులకు తట్టుకోలేక పురుగుమందు తాగి బలవన్ మరణానికి పాల్పడి ఈరోజు మరణించడం జరిగింది ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ మాట్లాడుతూ ....జనసేన పార్టీ ఒక మంచి నాయకుడ్ని ఈరోజు కోల్పోవడం చాలా బాధాకరమనీ ఎస్కే సాయి లేని లోటు ఎటపాక మండలంలో తీరని లోటుగానే మిగిలిపోతుందని

అలాగే మండలంలో జరుగుతున్న లోన్ యాప్ ల ద్వారా ఇంకా ఎంతమంది ఇబ్బంది పడుతున్నారు వీటన్నిటిపై పోలీసు వారు సమీక్షించి ఎక్కడా కూడా ఇటువంటి బలవన్ మరణాలకు పాల్పడకుండా యువతను కాపాడాలని అలాగే ఈ చావుకు కారణం అయిన వారిని ఎవర్ని కూడా ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని వారందరపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

## మండపేట విలీనంపై కపిలేశ్వరపురం మండలంలో జేఏసీ సమావేశం



**కపిలేశ్వరపురం, ఆగస్టు 9 పెన్ పవర్:**కపిలేశ్వరపురం మండల పరిధి అంగర లో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు జెఏసి చైర్మన్ కామన ప్రభాకరరావు శనివారం విలేకరులకు ఒక ప్రకటన లో తెలిపారు.

మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చేయాలన్న డిమాండ్‌తో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుఈ కార్యక్రమం ఈ నెల 10వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటలకు మండల సమావేశం అంగర గ్రామం లోని సిద్ధార్థ కాలేజ్ ఎదురుగా ఉన్న శ్రీ వీర వెంకట సత్యనారాయణ ఫంక్షన్ హాల్‌లో జరుగనుంది.జేఏసీ చైర్మన్ కామన ప్రభాకరరావు మండపేట నియోజకవర్గ అఖిలపక్ష నేతల ఆహ్వానం మేరకు అన్ని పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, పాత్రికేయులు ఈ సభలో పాల్గొని విలీనంపై తమ సూచనలు, సలహాలు అందించాలని కోరారు.సభ విజయవంతం కావడానికి అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వివరాలకు 8121397199 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## అదృశ్యమైన మహిళ, పిల్లలను పట్టుకున్న పోలీసులు



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 9:** జగ్గంపేటకు చెందిన ఒక వివాహిత తన ఇద్దరు పిల్లలతో ఈనెల 4వతేదీన అదృశ్యమైంది. దీనిపై జగ్గంపేట పోలీసేస్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదుచేశారు. జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్, ఎస్ఐ టి.రఘునాధరావు తన సిబ్బందితో టీమ్ లుగా ఏర్పాటుచేసి ట్రేస్ చేశారు. చివరకు వారు హైదరాబాద్లో ఉన్నట్లు గుర్తించి వారిని అక్కడి నుంచి శనివారం జగ్గంపేట తీసుకువచ్చారు. అనంతరం వారిని బంధువులకు అప్పగించి కౌన్సి లింగ్ ఇచ్చారు.

## అడవుల నిర్మూలన, ఆదివాసులపై అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడుదాం.







- తెగల స్వయం పాలనను చాటుదాం
- ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు.

**గంగవరం, పెన్ పవర్ ,ఆగస్టు 9 :** ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టీయూ, పి డి ఎస్ యు వి, పి ఓ డబ్ల్యు స్త్రీ విముక్తి తదితర ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రం గంగవరం లో ప్రదర్శన మరియు సభ నిర్వహించారు. ఈ సభకు ఆదివాసి సంఘం నాయకురాలు డొక్కులూరి సంగీత అధ్యక్షత వహించగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ముఖ్యఅతిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా సభలో ఆదివాసి హక్కుల కోసం పోరాడి అసువులు బాసిన అమరవీరులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పాలకవర్గాలు ఆడంబరంగా జరుపుతూనే ఆదివాసులను అడవుల నుండి దూరం చేసే విధానాలు అవలంబిస్తున్నారని విమర్శించారు. అనేక పోరాటాలు, త్యాగాలు ఫలితంగా ఆదివాసులు సాధించుకున్న చట్టాలను అమలు చేయడంలో పాలకవర్గాలకు చిత్తశుద్ధి లేదన్నారు. అడవిలోని అపారమైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను, ఆదివాసుల హక్కుల కోసం పోరాడుతున్న వారిని నిర్మూలన చేస్తున్నారని విమర్శించారు. 2025 గాను ఐక్యరాజ్యసమితి పిలుపులో భాగంగా ఆదివాసీ ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కు కోసం ఆదివాసీలు పోరాడాలని పిలుపునిచ్చారు. వన్ ఆఫ్ 70 యాక్ట్ ను, 1996 పేసా చట్టాన్ని, 2006 అడవి హక్కుల చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని ఐదు, ఆరు షెడ్యూలలోని ఆదివాసి రక్షణ చట్టాల అమలు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. జీవో నెంబర్ మూడును పునరుద్ధరించి అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పోడు భూములకు పట్టాలు, పోలవరం నిర్వాసితుల సమస్యలు, క్యాస్ట్ సర్టిఫికెట్లు వంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసి దినోత్సవాన్ని ఉత్సవంగా కాకుండా పోరాట దినంగా పాటించాలన్నారు. అడవుల నిర్మూలన, అణిచివేతలకు వ్యతిరేకంగా, స్వయం పాలన హక్కుల కోసం పోరాడాలని ఆదివాసులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ సంఘం నాయకురాలు చింతపల్లి రత్నం,భాను, ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వల్లూరి రాజబాబు,బి.రమేష్, కొండా దుర్గారావు ,ఏఐఎఫ్టియు అధ్యక్ష కార్యదర్శులు మడికి సత్యం, అంజిబాబు పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, సత్తిబాబు పి ఓ డబ్ల్యు స్త్రీ విముక్తి నాయకురాలు ఆర్ దేవి పారిశుద్ధ్య కార్మిక సంఘం కన్వీనర్ బొచ్చ ఏసు బల్లా సోమరాజు పెద్ద ఎత్తున ఆదివాసులు పాల్గొన్నారు.

## కరాటే టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ





డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నందు పవర్ కిక్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ వారు సెప్టెంబర్ 14 తారీకున నిర్వహించనున్న ఐదవ ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోస్టర్ ను మరియు ఛాంపియన్షిప్ ట్రోఫీ ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంధం పల్లంరాజు చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ పడాల అంజి తెలిపారు ఈ పోటీలకు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 1000 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ చిక్కం సురేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ సెక్రటరీ ఎ రవి . జనసేన నాయకురాలు కె మానస, ఈదరపల్లి ఎంపీటీసీ అడపా సత్తిబాబు, దొంగ శ్రీను మరియు ఇందుగుల ఆనంద్ పాల్గొన్నారు

## ఆదివాసి హక్కులు చట్టాల గురించి తెలుసుకోవాలి

- వైసిపి నాయకులు సిద్ధార్థ దొర



**గంగవరం, పెన్ పవర్ ,ఆగస్టు 9:**ఆదివాసీల రక్షణ కోసం భారత రాజ్యాంగం అందించిన హక్కులు చట్టాల గురించి ప్రతి ఒక్క ఆదివాసి తెలుసుకోవాలని వైసిపి నాయకుడు పండ సిద్ధార్థ దొర సూచించారు ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని శనివారం మండలంలోని ఓజుబంధలో ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ ముద్దు బిడ్డ (న్యాయవాది) వైసిపి నాయకుడు పండ సిద్ధార్థ దొర ముఖ్య అతిథి గా పాల్గొని ఆదివాసీల హక్కుల గురించి, చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు కుంజం సత్యవతి , కుంజం శ్రీనివాస్ దొర, పంచాయతీ సెక్రటరీ కుంజం గంగరాజు దొర, పండ బుచ్చిరాజు(టీచర్), చిన్న శ్రీనివాస్, రామకృష్ణ, గణేష్, దివాకర్, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసుల దినోత్సవం



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఆగస్టు 9 :** గిరిజలంతా ఐక్యంగా ఉండి వారి హక్కులను కాపాడటానికి కృషి చేయాలని గోండ్ వాన దండకారణ్య పార్టీ రాష్ట్ర కార్యదర్శి మడకం వెంకటేశ్వరరావు సూచించారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పి నారాయణపురం శివారులో తన వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసుల హక్కుల కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహావీరులైన కొమురం భీం, బిరుస ముండ, అల్లూరి సీతారామరాజు, రాంజీగొండి, లను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ ప్రభుత్వాలు అభివృద్ధి ముసుగులో గిరిజన ప్రాంతాలను తరలిస్తున్నారని ఆరోపించారు. ఇంకా కొన్ని గిరిజన గ్రామాలలో మంచినీరు, విద్యుత్, వైద్యం అందడం లేదని ఆరోపించారు. గిరిజనులు అభివృద్ధి చెందాలంటే ప్రతి కుటుంబానికి నాలుగు ఎకరాల భూమి ఇవ్వాలని అన్నారు. గిరిజనులు భాషా, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని అన్నారు. గిరిజనులంతా ఐక్యంగా ఉండి వారి హక్కులను కాపాడాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుండి సుమారు 500 మంది గిరిజనులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన ఏలూరు జిల్లా అధ్యక్షులు కుంజా ప్రసాదు, నాయకులు కోర్స ప్రసాద్, కనితి శేషగిరి, పోడియం రమేష్ ,బరగడ బుచ్చమ్మ కుంజ అజయ్, మడకం వెంకాయమ్మ, సోదిం రామారావు, మడకం శేషారావు, వంకా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ గిరిజన దినోత్సవం

## బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో





**టీ నర్సాపురం, పెన్ పవర్, ఆగస్టు 9 :**ప్రపంచ గిరిజన దినోత్సవం కృష్ణాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బంజారా నాయకులు భూక్యా భిగనాథం నాయక్ గిరిజన పతాకమును ఎగరేశారు. విద్యార్థులకు సంఘ పెద్దలు చేతుల మీదుగా పరీక్షలు వ్రాయటానికి వీలుగా ఉండేందుకుప్యాడ్ల ఉపయోగపడతాయి. విద్యార్థులకు ప్యాడ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు భూక్యా వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ మైదాన ప్రాంతంలోని గిరిజనుల అభివృద్ధి కోసం మినీ ఐటీడీఏను ఏర్పాటు చేయాలని అన్నారు. 500 జనాభా దాటిన గిరిజన గ్రామాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని అన్నారు. బంజారా నాయకులు భూక్యా భిగనాదం నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలను కలుపుతూ పోలవరం కేంద్రంగా గిరిజన జిల్లాను ఏర్పాటు చేయాలని కోరారు. పోలవరం శాసనసభ నియోజకవర్గంలో ఉన్న టి.నర్సాపురం మండలానికి గిరిజన ప్రాంత హెూదాను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

సంఘ నాయకులు ధరావత్ రవి నాయక్ మాట్లాడుతూ కొమురం భీమ్, బిర్సా ముండా, ఏకలవ్య, సేవాలాల్ మొదలైన గిరిజన వీరుల పోరాటాలు త్యాగాల స్ఫూర్తితో గిరిజనులు చైతన్యవంతులై విద్యా వైద్య ఆర్థిక రంగాల్లో అభివృద్ధిని సాధించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో. భూక్యా రాంప్రసాద్. భూక్యా సునీల్. లావుడియా శిరిబాబు. తేజవత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శించిన జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు



**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 9:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు శనివారం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధికి విచ్చేశారు. ఈ సందర్భంగా కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్ఐ ఎస్. రాము, ఆలమూరు ఎస్ఐ జి. నరేష్ ఆయనతోపాటు ఉన్నారు.

ముందుగా ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసు శాఖ చేపట్టిన భద్రతా చర్యలు, పార్కింగ్ సదుపాయాలు, మాడవీధులు, క్యూలైన్లను ఎస్పీ సమీక్షించారు. అనంతరం దేవస్థానం అధికారులు వారిని ఆలయ మర్యాదలతో ఆహ్వానించి స్వామివారి దర్శనం కల్పించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

## వెదురు నగరంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**అడ్డతీగల,పెన్ పవర్,ఆగస్టు 9 :** అడ్డతీగల మండలం వెదురునగరంలో సాయిరాం ఆశ్రమంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివాసి జెండాను ఎగరవేశారు.

భారత ఆదివాసి పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.అబ్బాయి రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఆదివాసీల సమస్యలు హక్కులపై మాట్లాడడం జరిగిందన్నారు. వెదురు నగరం పురవీధుల్లో ఆదివాసి ఫ్లెక్సీ పట్టుకొని నినాదాలు చేస్తూ సాయిరాం ఆశ్రమానికి చేరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఆదివాసి విద్యార్థి సంఘం నాయకుడు కారం అబ్బులు కోయ, భారత ఆదివాసి పార్టీ వై.రామవరం,మండల అధ్యక్షుడు కురసం సత్యనారాయణ దొర, ఆగూరి విశ్వ రెడ్డి ఈక నరసన్న దొర , భారత ఆదివాసి పార్టీ రంప చోడవరం డివిజన్ ఇంచార్జ మద్దేటి అంజిరెడ్డి, పలువురు ఆదివాసీలు పాల్గొన్నారు.




# సారాబట్టీపై పోలీసులు దాడి

**గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 09 :** శనివారం తమ సిబ్బందితో మండలంలోని తిరుమలాయపాలెం గ్రామ శివారులో నిర్వహిస్తున్న సారా బట్టీపై దాడిచేసి 10 లీటర్ల సారాను స్వాధీనపరచుకుని సారా బట్టీని,800 లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేసినట్లు స్థానిక ఎస్సై వీఎస్వీ పవన్ కుమార్ తెలిపారు.సారా బట్టీ నిర్వాహకుడు గ్రామానికే చెందిన గండిబోయిన వీరబ్రహ్మేంద్ర ను అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.



## రామాలయంలో ఘనంగా జంధ్యాల పౌర్ణమి



**ఉంగుటూరు, పెన్ పవర్ ఆగస్టు 9:** కైకరంలో ఉన్న సుందర సీతారామ స్వామి కళింగ రామాలయంలో శనివారం జంధ్యాల పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వామి అఖండం భాస్కర సత్య వెంకటరామయ్య శాస్త్రీయ పద్ధతిలో సామూహిక నూతన యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా జరిగిన ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు ఆధ్యాత్మిక ఉల్లాసంలో మునిగిపోయారు.

కార్యక్రమం ముగిసిన అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

## మున్సిపల్ కార్మికుల టూల్ డౌన్



**తాడేపల్లిగూడెం , పెన్ పవర్, ఆగస్ట్ 9:**మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెకు దిగాల్సి ఉంటుందని ఎఐటియుసి నాయకులు స్పష్టం చేశారు. శనివారం టూల్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయమే మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న కార్మికులు తమ పనిముట్లను ముందుపెట్టు కుని బైఠాయించారు.

ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమసుందర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా ఉద్యోగ, కార్మిక వర్గాల సమస్యలను ఇంతవరకూ అజెండాలోకి తీసుకోకపోవడం విచారకరమన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు దశలవారీ ఆందోళనా కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే మున్సిపల్ కార్మికులు సమ్మెకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడు తుందని స్పష్టం చేశారు.

ఎఐటియుసి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు,

ఎఐటియుసి ఏరియా కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు,

మున్సిపల్ వర్కర్స్ యూని యన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొడమంచిలి చంద్రరావు , మార్లపూడి కాటమరాజు , మాట్లాడారు.

కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అల్లం కుమారస్వామి , ధనాలరవి, రౌతు రాజేష్, బి. రామాంజనేయులు, బి.శివశంకర్, మండేల్లి రామకృష్ణ, కే. శ్రీనివాస్, అల్లం కుమారస్వామి, కళింగపట్నం శ్రీనివాస్, పెద్దిరాజు , లక్కవరపు శ్రీను, చాపల సావిత్రి , మండేల్లి జయసుధ, శారమ్మ, ధనాలలక్ష్మీ పాల్గొన్నారు.

## దంచి కొట్టిన వర్షం



**వై.రామవరం,పెన్ పవర్,ఆగస్టు 9 :** మండలంలో శనివారం సాయంత్రం నుండి వర్షం దంచి కొట్టింది.

శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ ఎండతో అల్లాడిన జనం, వెంటనే ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసిందని అంటున్నారు. ఈ భారీ వర్షం వల్ల మండలంలో వరి నాట్లు వేసుకోవడానికి రైతులు సన్నద్ధమవుతున్నారు.

## దమ్ము చక్రాలతో రోడ్లపైకి రావద్దు

జగ్గంపేట సీఐ వై ఆర్ కె



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 9:** ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు దమ్ము చక్రాలతో రోడ్లపైకి రావద్దని జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ సందర్భంగా పొలం పనులకు దమ్ము ట్రాక్టర్లను వినియోగిస్తారని అయితే పని పూర్తయ్యాక దమ్ము చక్రాలు తీసి రోడ్లపై రావాలన్నారు. దమ్ము చక్రాలతో రోడ్లపైకి వస్తే రోడ్డు దెబ్బతింటుందన్నారు. మన రోడ్లు మనమే కాపాడుకోవాలని డ్రైవర్లు యజమానులు సహకరించాలన్నారు. అలాగే వర్షాకాలం నేపథ్యంలో కాలువలు చెరువులు పూర్తి నీటితో నిండి ఉన్నాయని యువత, విద్యార్థులు స్నానాలకు చెరువులు కాలువలు వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు యువత సైతం అవగాహనతో మెలగాలని సరదా కోసం ఈత కొట్టడానికి కాలువలు చెరువులోకి దిగరాదని సూచించారు.

# కోనసీమ తిరుమల వాడపల్లిలో భక్తుల సందడి





● ఏడు వారాల నోముతో స్వామివారి కటాక్షం

**ఆత్రేయపురం,పెన్ పవర్ ఆగస్టు 9:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలోని శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగ, పద్మావతి సమేత స్వయంభు క్షేత్రం శనివారం భక్తుల తాకిడితో కళకళలాడింది. వేకువజాము నుంచే భక్తులు క్యూ లైన్లలో నిలబడి స్వామివారి దర్శనం పొందేందుకు ఉత్సాహం చూపారు.

ఏడు వారాల నోములు మోసుకొనే భక్తులు తెలుగు రాష్ట్రాలనే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా తరలివచ్చారు. దూర ప్రాంతాల నుండి ఏడు వరాల నోము నోసుకొనే భక్తులు కాలినడకన వచ్చి ఆ చందన వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకుంటున్నారు. ఆలయ అధికారులు తెలిపిన ప్రకారం, ఒక్కరోజే 55 వేల నుండి 70 వేల వరకు భక్తులు స్వామివారి సన్నిధి చేరుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులు తెలిపారు. ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణాలు చేసే భక్తులు గోవింద నామ స్వరాలతో ప్రతిధ్వని పలికేలా ఆలయ మాడవీధులంతా మారుమోగాయి.

వేకువజామున మేలుకొలుపు సేవ, ఐశ్వర్య లక్ష్మీ హోమం, అలంకార ఉత్సవం, సుప్రభాత సేవలు నిర్వహించగా, హారతితో భక్తులకు దర్శనం కల్పించారు. భక్తుల సౌకర్యార్థం మెరుగైన సదుపాయాలు అందిస్తున్నామని దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు.

సాయంత్రం ఆలయ సన్నిధిలో ఆధ్యాత్మిక సంకీర్తన కార్యక్రమం ఆలయానికి వచ్చిన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.



# ఘనంగా రాఖీపౌర్ణమి





**అమలాపురం రూరల్, పెన్ పవర్ ఆగష్టు: 09** ఈరోజు రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ అలాగే అమలాపురం శాసనసభ్యులు అయితబత్తుల ఆనందరావు అలాగే టిడిపి యువ నాయకులు గంధం పల్లం రాజు, జనసేన పార్టీ నాయకులు నల్ల శ్రీధర్, లింగోలు పండు, కానుపూడి రమేష్, ఆమని ఆటోమొబైల్స్ సంస్థ అధ్యక్షులు నానాజీ ఎమ్మెల్యే పి ఎ శ్రీనివాసరావు, రాష్ట్ర జనసేన పార్టీ వీర మహిళ కొప్పుల నాగ మానస చిందాడగరువు %వీ్రా.ు.జ% మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు పైన వారికి రాఖీ కట్టి రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరువురికి పట్టు చీరలు బహుమతులు ఇచ్చారు. మీ మహిళ ఆడపడుచులందరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ద

## రోహిణి హాస్పిటల్ ఆధ్వర్యంలో బోడసకుర్రులో ఉచిత వైద్య శిబిరం



**అల్లవరం, పెన్ పవర్, ఆగస్టు 09:**బోడసకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో పల్లెపాలెం గ్రామంలో సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరరావు అధ్వర్యంలో రోహిణి తల్లి పిల్లల హాస్పిటల్ యాజమాన్యం, ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వి ఎస్ ఎస్ ఎన్ మూర్తి, ఎంబీబీఎస్, ఎమ్ డి,డి సి హెచ్, వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి చిన్న పిల్లలకు అన్ని రకముల వైద్య ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.అనంతరం పిల్లలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి మాట్లాడుతూ రోహిణి ఆసుపత్రి డాక్టర్ మూర్తి మాగ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి చిన్న పిల్లలకు వైద్య సేవలు అందించాలని కోరినవెంటనే డాక్టర్ మూర్తి స్పందించి పల్లిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ముఖ్యం ఈ ప్రాంతంలో మెడికల్ క్యాంప్ పెట్టడానికి గల ముఖ్య కారణం వరదలో వచ్చే సమయం అందుకే ఈ గ్రామంలో ఉన్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు అత్యంత అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో అని అన్నారు.మరలా డాక్టర్ మూర్తి సహాయంతో బోడసకుర్రు గ్రామంలో మరో సారి ఉచిత వైద్య సేవలు అందించాలని రోహిణి డాక్టర్ మూర్తి ని కోరారు.

**పెన్ పవర్,ఆగస్టు 9:**జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం అమలాపురం రూరల్ మండలం బండారులంక లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్, మరియు ఆర్డిఓ, అమలాపురం తాసిల్దార్ హాజరయ్యారు..వారికి పుష్పగుచ్ఛ%ీ% ఇచ్చి స్వాగతం పలికిన సర్పంచ్ పెనుమల సునీతా ఏడుకొండలు....

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పండుగ.





-మహిళలకు చీరలు పంపిణీ చేసిన తుమ్మలపల్లి రమేష్.

**కిర్లంపూడి, పెన్ పవర్,ఆగస్టు 9:**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు జగ్గంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో రాఖీ పండుగను పురస్కరించుకొని తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో మహిళలకు తుమ్మలపల్లి రమేష్, రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయిగుణ శేఖర్ చీరలు పంపిణీ చేసి స్వీట్స్ తినిపించి రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కాచెల్లెమ్మలు తుమ్మలపల్లి రమేష్ కి రాఖీలు కట్టి, హారతులు ఇచ్చి ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ మా అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురంలో అక్కాచెల్లెమ్మలకు రాఖీ సందర్భంగా చీరలు పంచి రాఖీని పండుగ వాతావరణం లో చేస్తున్నారని,మా నాయకులు పవన్ కళ్యాణ్ ను స్ఫూర్తిగా తీసుకొని మా జగ్గంపేట నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాలలో అక్క చెల్లెమ్మలకు సుమారు 500 చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజలను అన్ని విధాలా మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే.

● మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జగ్గంపేట కో ఆర్డినేటర్ తోట నరసింహం
● సింహాద్రిపురంలో బాబు ష్యూరిటీ -మోసం గ్యారంటీపై ఇంటింట ప్రచారం





**కిర్లంపూడి పెన్ పవర్, ఆగస్టు 9:**సూపర్ సిక్స్ పథకాల పేరుతో రాష్ట్ర ప్రజలను అన్ని విధాలా మోసం చేసిన ఘనత కూటమి కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ తోట నరసింహం అన్నారు. ఎవ్వరికీ మంచి జరగలేదని, కిర్లంపూడి మండలం సింహాద్రిపురంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలపురెడ్డి కాశీవిశ్వనాథం, నంది వెంకన్న ఆధ్వర్యంలో బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. తోట నరసింహంతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట రాంజీ, పార్టీ నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసాలను క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గ్రహించారన్నారు. కూటమి నేతలు సూపర్ సిక్స్ పథకాల పేరుతో మాయమాటలు చెప్పి రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేశారన్నారు.ఏడాదిలోనే కూటమి పాలనలో ప్రజలు విసిగిపోయారని తగిన సమయంలో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాలపురెడ్డి పాపయమ్మ, ఎంపీటీసీ నంది భాగ్యవతి, పార్టీ సీని యర్ నాయకుడు తోట బాబ్జి మండల వైసిపి అధ్యక్షుడు పెనగంటి రాజేష్, వైస్ ప్రెసిడెంట్లు పాముల చంటి. మక్కా లక్ష్మీపార్వతి, వేగి రామకృష్ణ, తోట అయ్యన్న,బి సి సెల్ అధ్యక్షులు బేది బాబ్జి,రాపేటి శ్రీను, యువజన విభాగం సభ్యుడు నకిరెడ్డి సుధాకర్,మండల బీసీ సంఘం ప్రెసిడెంట్ కె వి రమణ మూర్తి, జనరల్ సెక్రటరీ అదారి మహేష్, అడబాల సుబ్బారాయుడు, ఒలేటి రాజు, జిల్లా అధికార ప్రతి నిధి కరుటూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మందపల్లి మందేశ్వర స్వామి తైలాభిషేకములు - భక్తి ప్రవాహంలో విరాళాల వర్షం





**కొత్తపేట, పెన్ పవర్, ఆగస్టు9:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలోని ప్రాచీన క్షేత్రం శ్రీ మందేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం తైలాభిషేకములు వైభవంగా నిర్వహించారు.

తెల్లవారుజామునుండి ఆలయ ప్రాంగణం "ఓం శనేశ్వరాయ నమః" నాదంతో మార్మోగింది. స్వామి సేవలో పాల్గొన్న భక్తులు నైవేద్యాలతో, భక్తి భావంతో విరాళాలు సమర్పించారు.తైలాభిషేకముల ద్వారా రూ.1,28,585 రూపాయలు, అన్నప్రసాదం విరాళాలుగా రూ.17,808 రూపాయలు ఆలయానికి లభించాయి. మొత్తంగా రూ.1,46,393రూపాయలు ఆలయానికి ఆదాయం వచ్చింది.

ప్రముఖుల తైలాభిషేకం: ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సీఐడి డిజిపి రవిశంకర్ అయ్యర్ కుటుంబ సమేతంగా స్వామి వారికి తైలాభిషేకం జరిపించుకుని, దేశ ప్రజల శాంతి, సుఖసంతోషాలు, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ఆధ్యాత్మికోత్సవంలో పాల్గొన్న భక్తులకు సహాయక మిషనర్ కార్యనిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు,ఆలయవర్గాలు కృతజ్ఞతలు తెలిపారు.

## రాఖీ పూర్ణిమ రోజున రాఖీ కట్టించుకున్న డిటిఓ





**అమలాపురం పెన్ పవర్, ఆగస్టు 9:**డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది పల్లిపాలెం చెందిన కామాడు దుర్గాప్రసాద్ బైక్ ప్రమాదంలో మరణించగా ,వారి కుటుంబం పోషణ దీన స్థితిలో ఉందని తెలుసుకున్న జిల్లా రవాణాశాఖ అధికారి డి శ్రీనివాసరావు వారికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. వాళ్ళ ఇంటికి వచ్చి సోదరిచే రాఖీ పూర్ణిమ సందర్భముగా రాఖీని కట్టించుకున్నారు. ఆమెకు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, మెయిన్ హెడ్ గార్డ్ నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి కృషి ..





## మన్యం జిల్లా కలక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్..

**కురుపాం / సీతం పేట, పెన్ పవర్, ఆగస్టు -9**
పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఐటిడిఏ పరిధిలో ఈరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తో పాటు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.
సీతంపేట ఏజెన్సీ ఏరియాలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో గిరిజన సాంప్రదాయ దుస్తుల్లో గిరిజన సంప్రదాయ నృత్యాలతో ఈ వేడుకలను సీతంపేట ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ నుండి ఐ టి డి ఎ ప్రాంగణం వరకు సాగింది. తదుపరి ఆదివాసి దేవత విగ్రహానికి ఎమ్మెల్యే, కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. తర్వాత ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. వివిధ గిరిజన పాఠశాల విద్యార్థులు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ఆహుతుల్ని మంత్రముగ్ధుల్ని చేశారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజు మనం అంతర్జాతీయ అదివాసి దినోత్సవాన్ని ప్రపంచ స్థాయిలో జరుపుకోవడం నిజంగా చాలా గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా ఆదివాసి ప్రజల ప్రాచీన జీవితం, వారి ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, పండగలు మరియు వారి సంస్కృతి సంప్రదాయాలను మననం చేసుకోవడ నిజంగా చాలా ఆనందంగా ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. మరొక్కసారి ఈ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ఆదివాసి సమాజానికి మరొక్కసారి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసుకొంటున్నాను.
గిరిజనుల సంస్కృతి, భాష, సాంప్రదాయాలను రక్షించడం, భూహక్కులు, జీవవైవిధ్యం మీద వారి పాత్రను గుర్తించడం అనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకోవాలని ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం జరిగినది.ఈ తీర్మానాన్ని గౌరవిస్తూ 2014 వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి వర్యులు గౌరవ చంద్రబాబు నాయుడు గారు ఈ యొక్క ఆదివాసీ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా నిర్ణయంతీసుకొనడం జరిగింది. అప్పటి నుండి నేటి వరకు మన ఐ. టీ. డీ. ఏ ఆధ్వర్యంలో ఈ ఆదివాసీ దినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది. అదే పరంపరలో ఈ సంవత్సరం కూడా మన జిల్లా రధసారధి అయినటువంటి జిల్లా కలెక్టర్ గారు, మన శాసన సభ్యులు
మరియు మీ అందరితో ఈ పండుగ జరుపుకోవడం చాల ఆనంద దాయకమని అన్నారు. ఈ సంవత్సరం (2025) ఈ పండగ ముఖ్యం 'ఇంటెలిజెన్స్ ఆర్టిఫిషియల్ హక్కులకు రక్షణ, భవిష్యత్తును సుందరంగా తీర్చడం" అనే ప్రధాన థీమ్ తో జరుగు జరుగుతోంది. స్థానిక ఆదివాసి సమాజం ప్రాచీన పరిజ్ఞానం యొక్క గార్డియన్లుగా, జీవవైవిధ్య సంరక్షకులుగా, సంస్కృతిరక్షకులుగా ఉండాలని ఆశిస్తూ గుర్తిస్తూ, ఏ 1 (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) యొక్క అవకాశాలు, ప్రమాదాలను సమతులంగా చూసి దాన్ని ఆదివాసి సమాజం తమకు అనుగుణమైన రూపంలో రూపొందించుకోవాలి అని ఐక్యరాజ్యసమితి ఆదివాసి సమాజంకు పిలుపునిస్తుంది.సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ సీతంపేట జిల్లా పరిధిలో, 20 ట్రైబల్ సబ్ ప్లాన్ మండలాల నందు 1239 ఆవాస ప్రాంతాలు కలవు. ఈ 1239 ఆవాస ప్రాంతాలలో సుమారు 1,63,001 గిరిజన జనాభా కలదు. వీరి అభివృద్ధికి ఐ.టి.డి.ఎ. సీతంపేట ద్వారా వివిధ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు. చేపట్టడం జరుగుతుంది. ముఖ్యంగా విద్య, వైద్యం, మౌళిక సదుపాయాలైన రహదార్లు, త్రాగునీరు, విద్యుత్ సదుపాయం, గృహ నిర్మాణాలు కొరకు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల సహకారంతో ముందుకు సాగడం జరుగుతుంది. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పరిధిలో 47 ఆశ్రమపాఠశాలలు, 191 జి.పి.ఎస్.పాఠశాలలు, 18 పోస్ట్ మెట్రిక్ కళాశాల వసతి గృహాలు, 04 రెసిడెన్షియల్ పాఠశాలలు, 34 రెసిడెన్షియల్ కళాశాలలు,02 మినీ గురుకులంలు, 02 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు వెరసి మొత్తం 268 గిరిజన విద్యాలయాల్లో 20168 విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరి సంక్షేమానికి ప్రభుత్వం నుండి ఉచితంగా స్టూడెంట్స్ కిట్స్ ద్వారా యూనిఫాము క్లాత్, స్కూల్స్ ట్యాగ్లు, భూట్లు,
భూట్లు, నోట్ బుక్స్, టెక్ట్ బుక్స్ మరియు నిఘంటువు అందిచబడుచున్నవి మరియు బెడ్ షీట్లు, ఉన్ని రగ్గులు, ట్రంక్ బాక్సు, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు,ఉచిత ఆహారం మరియు ఉచిత విద్య గిరిజన విద్యార్థులకు అందిచబడుచున్నవి.
పోస్ట్ మాట్రిక్ స్కాలర్షిప్ (ఆర్. టీ.ఎఫ్) పథకం క్రింద 1335 మంది విద్యార్థులకు రూ.71.26 లక్షలు
విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి జమచేయడం జరిగినది. అదే విదంగా పోస్ట్ మాట్రిక్ స్కాలర్షిప్ (ఎం. టీ.ఎఫ్ ) పథకం ద్వారా 770 మంది విద్యార్థిని, విద్యార్థులకు రూ.70.75 లక్షలు విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి జమచేయడం జరిగినది.2024-25 విద్యా సంవత్సరానికిగాను, ఎస్.ఎస్.సి పరీక్షలకు 1680 మంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు హాజరుకాగా 1533 మంది మొత్తంగా 31 శాతం ఉత్తీర్ణుల సాధించడమైనది.
గిరిజన ప్రాంతంలో సికిల్ సెల్ ఎనిమియా నిర్మూలన కొరకు శ్రీకాకుళం జిల్లా పరిధి లో 109972 మందికి సికిల్ సెల్ ఎనిమియా సాల్యుబిలిటీ టెస్ట్ లు చేయడం జరిగినది. ఇందులో 180 మంది పాజిటివ్ గాను, 4882 మంది ట్రైట్స్ గాను మరియు 93396 మంది నెగటివ్ గాను నిర్ధారించబడిరి. పాజిటివ్ గా గుర్తించబడిన 180 మందికి తదుపరి వ్యాధి నిర్ధారణ కొరకు కే. జీ. హెచ్ వైద్యుల ఆధ్వర్యంలో హెచ్ పి సి ఎల్ పరీక్షల నిర్వహించగా వీరిలో 79 మంది పాజిటివ్గా నిర్ధారించబడిరి. ప్రభుత్వం వారి ద్వారా పెన్షన్ సదుపాయం కల్పించుటకు చర్యలు తీసుకొనబడుచున్నవి.
ఏజెన్సీలో మాతా శిశు మరణాలు నివారించడానికి మరియు సుఖవంతమైన ప్రసవాల కొరకు సీతంపేట యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు గర్భిణీ స్త్రీల కొరకు వసతి గృహం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో నిరంతర పర్యవేక్షణ కొరకు వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బందిని
అందుబాటులో ఉంచడం జరిగింది. ఇంతవరకు 291 మంది గర్భిణీస్త్రీలు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవడం జరిగింది.
సీతంపేట ఐ.టి.డి.ఎ. పరిధిలో రహదారి సౌకర్యం లేని 291 ఆవాస ప్రాంతాలకు గాను, 215 గిరిజన గ్రామాలకు రూ. 13,983.90 లక్షల అంచనా వ్యయంతో 215 రోడ్డు పనులు మంజూరు కాబడినవి. పనులు ప్రగతిలో ఉన్నవి. ఇంకనూ రహదారి సౌకర్యం లేని 76 ఆవాస ప్రాంతాలకువచ్చే రెండు సంవత్సరాలలో పూర్తి స్థాయి రహదారి సౌకర్యాలు అందిచుటకు చర్యలు తీసుకొనబడు చున్నవి.
గిరిజన గ్రామాలకు సురక్షిత త్రాగు నీరు అందించుటకు జల జీవన్ మిషన్ పథకం . ద్వారా 1793 పనులు రూ.30,774.19 లక్షల అంచనాలతో మంజూరు కాబడినవి. ఇంతవరకు 395 పనులు పూర్తి కాబడినవి. మిగిలిన 1318 పనులు ఈ ఆర్థిక సంవత్సరం లో పూర్తి చేయడం కోసం చర్యలు తీసుకొనబడు చున్నవి.
కొండ చీపుర్లకు గిట్టుబాటు ధర కల్పించుటకు ఫార్వర్డ్ ఆక్షన్ పద్ధతిని అందుబాటులోకి తీసుకు రావడం వలన గిరిజనులకు మంచి గిట్టు బాటు ధర కల్పించడం జరుగుతుంది.
అదే గత సంవత్సరం లోదీనివలన ఈ సంవత్సరం 2,87,272 చీపుర్లు అమ్మకం జరిగింది.
9,927 మాత్రమే అమ్మకాలు జరగడమైనది.
గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీలకు కావలసిన నాణ్యమైన సరుకుల అమ్మకాలు కొరకు ఒక మొబైల్ గిరి బజార్ వాహనం అందుబాటులో కి తీసుకు రావడం జరిగినది.రిజర్వు ఫారెస్ట్ పరిధిలోని ఆవాస ప్రాంతాల్లో నివసిస్తున్న 218 ఇల్లు లేని గిరిజనులకు 4.50
ఎకరాల ఇండ్ల స్థలాలను ఆర్. ఓ.ఎఫ్.ఆర్ పథకం ద్వారా కేటాయించడం జరిగింది.అదేవిధంగా ఆర్. ఓ.ఎఫ్.ఆర్ పథకం ద్వారా 135 మంది లబ్దిదారులకు 163.5 ఎకరాల అటవీ భూమి పై హక్కులు కల్పించడం జరిగినది.అటవీశాఖ అభ్యంతరాలు తెలిపిన 42 రోడ్డు పనులకు 23.52 హెక్టర్ ల భూమిని ఆర్. ఓ.ఎఫ్.ఆర్
పథకం ద్వారా కేటాయించడం జరిగినది.
ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ పార్వతిపురం మన్యం జిల్లాలో 33 శాతం గిరిజనులే ఉన్నారని ఈ గిరిజనులలో లక్ష మంది పైబడి పివిజిటీలు ఉన్నారు. గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం వివిధ రకాల పథకాలతో వారి అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గిరిజనులు అమాయక ప్రజలు స్వచ్ఛమైన మనసు కలవారు. సీతంపేటలో ప్రకృతిని ఆస్వాదించడానికి ఎన్నో జలపాతాలు కొండలు వాగులు ఉన్నాయని, ఎంత స్వచ్ఛమైన మనసు ఉన్న గిరిజనులు ఉండే ఈ ప్రాంతంలో వారికి ప్రభుత్వం ఎన్నో రకాలుగా ఆదుకుంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.
ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ ఉన్నత స్థానాలు అధిరోహించాలి అంటే చదువు ఒకటే మార్గం అని మన గిరిజన అందరికీ ప్రత్యేక అవకాశాలు ప్రభుత్వాలు కల్పించే కాబట్టి వాటిని సద్వినియోగం చేసుకోవాలని, గిరిజనులు పండించే పంటలు జిసిసి ద్వారా



కొండచిపుర్లు పసుపు జీడిపిక్క మొదలైన వి ఎగుమతులు చేస్తున్నారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో కొండ చివరి ప్రాంతం వరకు రోడ్డు సౌకర్యం మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని. మారుమూల గిరిజన ప్రాంతాలలోఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు అంబులెన్స్ వెళ్లలేని పరిస్థితిల్లో ఉన్న గ్రామాలకు ఫీడర్ అంబులెన్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. సీతంపేట గిరిజన ప్రాంతంలో త్వరలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులోకి రానున్నది అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి చిన్నబాబు, పాలకొండ డి.ఎస్.పి రాంబాబు, సిఐ చంద్రమౌళి, డిప్యూటీ డీఈవో రామ్మోహన్రావు, ఏఎంవో కోటిబాబు, ఉపాధిహామీ ఏపీడి శ్రీహరిరావు, డిప్యూటీ డిఎం హెచ్ వో విజయ పార్వతి, ఇతర అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, గిరిజన సంఘ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి దంపతులు





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 9 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో శనివారం శ్రీ స్వామివారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వై.లక్ష్మణరావు దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు.
వీరికి ఆలయ కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాధరావు స్వాగతం పలికారు. సహాయ కార్యనిర్వాహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, ఆలయ ప్రధాన అర్చకులు సీతారామాచార్యులు వేదమంత్రాలతో ముందుగా కప్పస్తంభం ఆలింగనం, అనంతరం బేడా మండపం ప్రదక్షిణ చేయించి, స్వామివారి దర్శనం కల్పించారు. దర్శనం అనంతరం వేద పండితులచే వేదాశీర్వచనమిచ్చి, స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. ఆలయ ఈవో స్వామివారి పటము, ప్రసాదాలు బహూకరించారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 9 :** దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ బొమ్మిడి





**ఎన్ఏడి, పెన్ పవర్, ఆగస్టు 9 :** జీవీఎంసీ 90వ వార్డ్ లక్ష్మీనగర్, ఎఫ్.బ్లాక్, కొండవాలు ప్రాంతాల్లో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు సూచనలతో వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ అభివృద్ధిలో భాగంగా కాలువలు, రోడ్లు, మెట్లు పనుల నిమిత్తం జీవీఎంసీ నిధుల్లో రూ.37లక్షలతో శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి వార్డ్ అధ్యక్షులు శరగడం అరుణ్, వర్క్ సూపెర్వైజర్ రామకృష్ణ, సోమేశ్, నరవ పైడిరాజు, మాణిక్యం, శ్రీను పట్నాయక్, పోతల సతీష్, రామకృష్ణ, వెంకటలక్ష్మి, మణి, బి.లక్ష్మి, సత్యవేణి, కళ్యాణి, ఉషా, దుర్గా స్థానికులు పలువురు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా రాఖీ పౌర్ణమి పండుగ

### సోదర సోదరి అనుబంధాన్ని తెలియజేసేదే రక్షబంధన్

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 09.** మండల వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు సోదర సోదరీమణులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. అక్క చెల్లెలు తమ సోదరులకు రాఖీలు కంటే శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లను తినిపించారు. రాఖీ కట్టిన సోదరిమణులకు సోదరులు కానుకలను ప్రేమగా అందించారు. నాకు నువ్వు రక్ష - నీకు నేను రక్ష అంటూ చెప్పుకుంటూ తమ అనుబంధలు మరింత బలపడాలని భగవంతుని కోరుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీలు కొనుగోలు చేసే మహిళలతో రాఖీ విక్రయ కేంద్రాలు వద్ద సందడి వాతావరణం నెలకొంది. మండల వ్యాప్తంగా రాఖీ పండుగ వేడుకలను మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు.



# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్





**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 09. పెన్ పవర్.** మండల కేంద్రంలో ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్ ప్రాంగణంలో మండలంలోని వివిధ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో శనివారం నాడు 'ప్రపంచ ఆదివాసీ దినోత్సవం' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గిరిజనులు,అన్ని గిరిజన సంఘాలంతా ఏకమై ఒక పండగలా ప్రపంచ ఆదివాసి దినోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం,ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవ్వడం చాలా ఆనందంగా ఉందని.ప్రతి ఏటా ఇలాగే అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా మన ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఈ పండగ వాతావరణం గురించి ప్రపంచమంతా చాటి చెప్పుకునేలా జరుపుకోవాలని.ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పలు పాఠశాలల విద్యార్థినిలు హాజరయ్యారు వారితో ప్రభుత్వ విప్. తోయక జగదీశ్వరి,గిరిజన సాంప్రదాయ థింసా నృత్యలు చేశారు.కార్యక్రమంలో వివిధ గిరిజన సంఘాల నాయకులు,గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు,అనంతరం ఎమ్మెల్యే.జియ్యమ్మవలస మండలం.వట్టిగెడ్డ రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విండ్ బాల్ టోర్నమెంట్ గోడపత్రిక ఆవిష్కరణ




**గాజువాక :పెన్ పవర్ , ఆగస్టు 09:**శ్రీ పొలమమాంబ యూత్ గొంతిన వానిపాలెం యూత్ అధ్వర్యంలో మజ్జి జగదీష్ సారధ్యం లో స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా విండుబాల్ టోర్నమెంట్ పోస్టర్ గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో 73 వార్డు తెలుగుదేశం పార్టీ నాయుకులు స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి గాజువాక బి సి సంక్షేమం సంఘం అధ్యక్షుడు జాగారపు శ్రీను, గొంతిన వానిపాలెం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం అధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

- రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలు ఆదివాసులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలి.
- మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గిరిజన సంఘం జెండా ఆవిష్కరించిన సీనియర్ నేత వి లైకోన్






**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 09.**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివాసి సంఘం అధ్యక్షుడు ఎంఎం శ్రీను అధ్యక్షతన శనివారం జరిగిన ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నేత కొర్రా త్రినాధ్ మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులు ఆదివాసులకె కల్పించాలన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు పరంగా ప్రభుత్వం ఆదివాసీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, రోడ్లు, మంచి నీరు సౌకర్యం సర్వహక్కులు ఆదివాసులకు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో రక్షణ కవచంగా ఉన్న జీవో నెంబర్ 3 తక్షణమే పునరుద్ధరణ చేసి వందకు వందశాతం ఆదివాసులకే ప్రతి శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. కేంద్రాల్లోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరంలో ఆదివాసీ అటవీ సంపదని అదానీ, అంబానీ కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తు ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కుల, మత సామాజిక విభజన సృష్టిస్తుందని ఈ విషయంపై ప్రజలు విద్యార్థులు నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆదివాసులకు రావలసిన అన్ని హక్కులు చట్టాలు జీవో నెంబర్ 3 అన్ని కల్పించిన నాడే ఆదివాసులకు పూర్తిగా ఆదివాసి దినోత్సవం ఏర్పడినట్లు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పి.సత్యనారాయణ, జి నారాయణ, ఎస్.గాసిరామ్ దొర, పి రామదాసు, జి జిన్నా, కె డోంబ్రు, ఎస్ఎఫ్ఐ నాయకులు భాస్కర్, అనిత, దివ్య, నందిని, మహాలక్ష్మి, ప్రవీణ్ కుమార్, చరణ్, మహేష్ అధిక సంఖ్యలో విద్యార్దులు పాల్గొన్నారు.

## గిరిజన చట్టాలు, హక్కులు అమలుకై పోరాటం

- జిల్లా పరిషత్ అతిథి గృహంలో వైసీపీ నేతలు ఘనంగా ఆదివాసి దినోత్సవం నిర్వహణ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 09.**ఆదివాసుల చట్టాలు హక్కులు పటిష్ఠంగా అమలు కొరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని వైసీపీ నాయకులు తెలిపారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ చైర్పర్సన్ అతిథి గృహంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అభివృద్ధికి దూరంలో ఉంటూ అడవి తల్లి ఒడిలో కష్టాన్ని నమ్ముకుంటూ జీవిస్తున్న గిరిపుత్రులు అభివృద్ధి చెందాలన్నారు. భారతదేశ స్వాతంత్ర్యం కొరకు ఆదివాసి గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు కొమరం భీమ్, గంటందొర, మల్లుదొర, మగ్రికామయ్య, బిర్సాముండా లాంటి వారు గిరిజనులకు ఆదర్శం అన్నారు. ఆదివాసులుగా గిరిజన సాంప్రయాదాయలను, చట్టాలు, హక్కులు కాపాడుతూ ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమానికి ముందర స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటానికి పూలదండలతో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా వైసీపీ జేసీఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, వైసిపి సీనియర్ నేత జెవివిఎన్ మూర్తి, సుజనకోట ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి జి సన్యాసిరావు, నేతలు తిరుపతి, రాజారావు, జనం తిరుపతి, భాస్కర్, కళ్యాణ్ రామ్, సీతారాం రాంప్రసాద్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## డీకే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్ స్వగృహంలో ఘనంగా రాఖీ వేడుకలు







**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 9 :** పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం, 89వ వార్డులో డీకే ఫౌండేషన్ చైర్మన్, వైఎస్ఆర్సిపి స్టేట్ వింగ్ జనరల్ సెక్రటరీ దొడ్డి కిరణ్ నో స్వగృహములో రాఖీ వేడుకలను ఆనందోత్సవాల మధ్య ఎంతో ఘనంగా నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భముగా వార్డులో ఉన్న అనేక మంది మహిళలు దొడ్డి కిరణ్ణను సోదర భావంతో రాఖీలు కట్టి, బొట్లు పెట్టి , హారతులిచ్చి ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా దొడ్డి కిరణ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలందరితో పాటు, ముఖ్యంగా సోదరీ, సోదరీమణులు సుఖ సంతోషాలతో తులతూగాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని అన్నారు. ముఖ్యంగా హిందూ దేశంలో హిందూత్వ సాంప్రదాయాలతో పాటు అన్నా చెల్లెళ్ళ అనుబంధాన్ని తెలియజేస్తుందని తెలిపారు. నాకు నువ్వు రక్ష, నీకు నేను రక్ష అంటూ అందరూ అనుబంధ బాంధవ్యాలు పెంపొందించుకోవాలని దొడ్డి కిరణ్ తెలిపారు. రాఖీ కట్టి, స్వీట్లు తినిపించిన అక్క చెల్లెమ్మలకు కిరణ్ లక్ష్మి దంపతులు చేతులు మీదగా చీరలు పెట్టి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మందికి పైగా మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ స్వామివారి అన్నదానానికి సీఎంఆర్ అధినేత రూ.2 లక్షల విరాళం



**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 9 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో
విశాఖకు చెందిన సీఎంఆర్ టెక్స్టైల్స్ మరియు జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మావూరి వెంకట రమణ, ఆయన కుమారుడు బాలాజీ
శ్రీ స్వామివారి నిత్య అన్న ప్రసాదమునకు రూ.2 లక్షలు చెక్కు రూపంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాథరావుకి అందజేశారు. ఈ విరాళంపై వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం ఒక రోజు తన పేరున స్వామివారి నిత్య అన్న ప్రసాదం భక్తులకు అందించవలసిందిగా దాత కోరారు. దాతకు స్వామివారి దర్శనం, అనంతరం శేష వస్త్రంతో సత్కరించి, ప్రసాదాలు అందజేశారు.

## సచివాలయం 15 కి.మీ దూరంలో ఉండటంతో ప్రజల ఇక్కట్లు





- సచివాలయానికి వెళ్లలేక ప్రభుత్వ పథకాలు పొందుటకు ఇబ్బందులు.
- బూసిపుట్టు నిర్మాణంలో ఆగిపోయిన సచివాలయ భవనాలు.
- వెంటనే సచివాలయాన్ని బూసి పుట్టు పంచాయతీ కేంద్రంలో ఏర్పాటు చేయాలి.
- బూసిపుట్టు పంచాయతీ సర్పంచ్ కిల్లో రాజమ్మ, పంచాయతీ ప్రజలు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 09.**గ్రామ సచివాలయానికి వెళ్లాలంటే 15 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో సచివాలయానికి గిరి ప్రజలు వెళ్లలేక పూర్తిస్థాయిలో ప్రభుత్వ పథకాలు పొందలేక దూరమవుతున్నారని బుసిపుట్టు పంచాయితీ సర్పంచ్ కిల్లో రాజమ్మ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ.. మండల కేంద్రానికి అత్యంత మారుమూల బూసిపుట్టు పంచాయితీ నుంచి 15 కిలోమీటర్ల దూరం ప్రయాణించి గ్రామ సచివాలయంలో గిరిజన ప్రజలు వెళ్లలేక ప్రభుత్వ పథకాలు పొందుటలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సరిహద్దు పంచాయతీ అయిన కుమడలో గ్రామ సచివాలయం ఉండటం, పంచాయతీ ప్రజలు సచివాలయానికి వెళ్ళుటకు వాహన సదుపాయాలు లేకపోవడంతో ప్రజల కష్టాలు వర్ణనాతీతం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు సచివాలయల వ్యవస్థ ద్వారానే ప్రజలకు అందుతున్న నేపథ్యంలో వివిధ సర్టిఫికెట్లు, రేషన్ ఆన్లైన్, ఆధార్ సీడింగ్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలు పొందలన్నా అవీ ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదన్నారు. ప్రభుత్వ పథకాలు పొందుటకు సచివాలయాలు కీలకం కావడంతో ప్రజలు సచివాలయానికి వెళ్లలేక ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బుసిపుట్టు పంచాయతీ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనాలను తక్షణమే పూర్తి చేయాలని, కుమడలో వెళ్లి తమ పనులు చేయించుకొనుటకు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి భూసిపుట్టు గ్రామ పంచాయతీ కేంద్రంలో సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేయాలని పంచాయతీ ప్రజలతో కలిసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రజలు కే నాగేశ్వరరావు, వంతాల మంగళన్న, కే సూరిబాబు, వి గణపతి, డి తిరుపతి, కే రామారావు, రవి, సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## రహదారి భద్రత కోసం ఆగస్టు మాసంలో ప్రత్యేక డ్రైవ్‌లు

- అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 8 :** రహదారి ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలు రక్షించాలనే లక్ష్యంతో ఆగస్టు నెలలో ప్రతివారం ఒక ప్రత్యేక అంశంపై రహదారి భద్రత డ్రైవ్‌లు నిర్వహించనున్నట్టు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు డ్రంకన్ డ్రైవ్, అతి వేగం (ఓవర్‌స్పీడ్), హెల్మెట్ ధరించకపోవడం, ప్రమాద ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్) వద్ద నిబంధనల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నామని ఎస్పీ తెలిపారు. డ్రైవ్‌లలో ముఖ్యాంశాలు మద్యం సేవించి వాహనం నడిపే వారికి ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని, వాళ్లపై కఠినంగా కేసులు నమోదు చేస్తావని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అతి వేగంతో వాహనం నడిపి ఇతరులకు ప్రమాదం కలిగించే వారిపై కఠిన చర్యలు. హెల్మెట్ ధరించకపోతే చలానా విధింపు, అలాగే హెల్మెట్ ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, ప్రమాదాలు తరచుగా జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు, సంబంధిత విభాగాలతో సమన్వయం చేసి, లైటింగ్ సౌకర్యాలు, ఇంజినీరింగ్ మార్పులు, మధ్య విభజనలో అక్రమ మార్గాల మూసివేత, మొక్కల తొలగింపు వంటి చర్యలు, ఎస్పీ సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా ఎస్ఐ నుండి పైస్థాయి పోలీస్ అధికారులు ప్రతిరోజు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, నమోదు చేసిన కేసుల వివరాలను జిల్లా కేంద్రానికి పంపించాలి. ఆగస్టు నెలలో ప్రతి వారం ఒక అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి క్రమబద్ధమైన అమలు జరగాలని ఆయన ఆదేశించారు.

## అన్నా చెల్లెల్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకే రాఖీ పండుగ.. చోడే పట్టాభిరామ్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖ పట్నం,ఆగస్టు 9**అన్నా చెల్లెల్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకే రాఖీ పండుగ అని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడె వెంకట పట్టాభిరామ్ పేర్కొన్నారు. శనివారం జరిగిన రాఖీ పౌర్ణిమ సందర్భంగా రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆయనకు రాఖీ కట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఎంతో ఇష్టంగా జరుపుకునే రాఖీ పండుగ అన్నా చెల్లెల్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.హెూమ్ మంత్రి అనిత మాట్లాడుతూ పట్టాభిరాం.తనను తన సొంత చెల్లెలు వలె చూసుకుంటూ రాజకీయంగా తనను బాగా ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతంలో ఆదివాసులకే ఉద్యోగాలు కేటాయించాలి

- ప్రతీ పల్లెలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదివాసి వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 09.** గిరిజన ప్రాంతంలో ఆదివాసులతోనే వంద శాతం ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదివాసి వైస్ చైర్మన్ వెంగడ నిలకంఠం తెలిపారు. మండల కేంద్రంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్కులో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెచ్చంగి సాధురం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపి రాష్ట్ర ఆదివాసి వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరితోనే జీవో నెంబర్ 3 రద్దు చేయబడిందని, 2024 సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ రాష్ట్ర కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. జిఓ నెంబర్ 3 ఉద్యోగ రిజర్వేషన్ పునరుద్ధరణ విషయమై స్పష్టమైన ప్రకటన చేయాలని, షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ నియామక చట్టంను పాడేరు పర్యటనలో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ సభలో ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ నుండి ఆదివాసీల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కులు చట్టాలు భూమి, అటవి వనరులు అన్యాకాంతం అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెసా, అటవి హక్కుల చట్టం నిర్వీర్యం చేశారని, ఆదివాసి ప్రాంతంలో ఆదివాసి గిరిజనులకు ప్రత్యామ్నాయ చట్టం ఏర్పాటుచేసి గిరిజనులకు 100 శాతం ఉద్యోగాలు ఆదివాసులకు ప్రకటించాలన్నారు. అలాగే ఆదివాసి చట్టాలు, రిజర్వేషన్ల రక్షణకు సంపూర్ణంగా అమలు చేయటానికి ప్రకటన చేయాలన్నారు. అదేవిధంగా ఆగస్టు 9 న సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. స్వాతంత్ర్యం అనంతరం ఇప్పటివరకు ఏలుతున్న ప్రభుత్వాలు వారి వారి పార్టీల రాజకీయ ప్రయోజనాల కోసం గిరిజనులను వాడుకుంటున్నారని, ఆదివాసీల జీవోలను రద్దు చేస్తూ రాయితీలను దారి మళ్లిస్తున్నారని, ఆదివాసుల పక్షాన అండగా నిలబడవలసిన గిరిజన ప్రజా ప్రతినిధులు వారి వ్యక్తి గత ప్రయోజనాల కోసం రాజకీయ పార్టీలకు దళారీలుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ హక్కులు, చట్టాల కోసం ప్రజా ప్రతినిధులైన ఎంపీలు, ఎమ్మెల్యేలు కృషి చేయాలని అన్నారు. తూతూ మంత్రంగా ఆదివాసీలతో సభలు పెట్టి సరిపెట్టుకుంటే ఆదివాసీలకు ప్రయోజనం ఏమి ఉండదని, భూమిలేని గిరిజన నిరుపేదలకు పెండింగ్ లో ఉన్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసీలచే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వెంగడ జగన్ తదితరులు పాల్గొన్నారు.




# గంగవరం లో ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 9:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జీకే వీధి మండలంలోని దారకొండ పంచాయితీ గంగవరం గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో వివిధ ఆదివాసీ తెగలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నాయకులు ఆదివాసీల హక్కులు, వారి సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణపై ప్రధానంగా ప్రసంగించారు. ఆదివాసీల చారిత్రక ప్రాధాన్యతను, ఆత్మగౌరవాన్ని చాటిచెప్పేలా ఈ కార్యక్రమం సాగింది. పోరాట స్ఫూర్తిని, ఐకమత్యాన్ని ప్రతిబింబిస్తూ పాల్గొన్నవారు నినాదాలు చేశారు. సభలో ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగింది. హక్కుల సాధన కోసం ప్రజలు ఐక్యంగా నిలబడతామని, తమ లక్ష్యాల సాధనకు ముందడుగు వేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాంగి నాగేశ్వరరావు, సుంకరి విష్ణుమూర్తి, కవర్ల భగవాన్, పర్ధని సోమ్ర, తమర్బా బలరాం, పంగి పుల్లయ్య, కొర్ర బలరాం, కవర్ల పుష్పరాజ్, కొర్ర దొంబు, వంతల చిట్టిబాబు, మల్లేష్, బురిడీ రాము, దొర నారాయణ, వంతాల సొన్ను, కొడ నారాయణ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో ఆదివాసీ ప్రజలు హాజరై, ఈ దినోత్సవాన్ని ఆత్మీయంగా, ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం వారి హక్కుల పరిరక్షణకు, జీవన ప్రమాణాల మెరుగుదలకై సాగుతున్న ఉద్యమానికి ఒక మైలురాయిగా నిలిచింది.ద

# మండల కేంద్రంలోఅంగరంగ వైభవంగా ఆదివాసీ దినోత్సవం





**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 9 :** ఆదివాసులం.. తాము మూలవాసులం, తమ హక్కులను చట్టాలను కాపాడుకునేందుకు ఐక్యవాసులం ' అంటూ గిరిజనులు నిలదించారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఆదివాసి గిరిజన సంఘం, గిరిజన ఉపాధ్యాయ సంఘం, గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించారు. భారీ ర్యాలీ నిర్వహించి గిరిజన సాంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... గిరిజన చట్టాలను హక్కులను కాపాడేందుకు పాలకులు శ్రద్ధచూపాలన్నారు. జీవో నెంబర్ 3కు ప్రత్యామ్నాయ జీవో తీసుకురావాలన్నారు. ఆదివాసి చట్టాలకు హక్కులకు తూట్లు పొడిచే ప్రయత్నాలను ఆపకుంటే, ఎదురుదాడి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్ బాబు, మండల వైసిపి అధ్యక్షుడు బిడిజన అప్పారావు, నేతలు ఎస్.సూరిబాబు, ఇరువాడ దేవుడు, ధనార్జున్, సీదరి సన్యాసిరావు, దేవుడు మాస్టారు, పనింద్ర, నర్శి పాపారావు, నర్సి కృష్ణ, పాడి గంగాధర్, తుచ్చ రామారావు, పొట్టిక పోతురాజు, బూరుగు వెంకట్రావు, ఉల్లి సూరిబాబు, యాళ్ల సింహాచలం, అంబటి నూకరాజు, లకె ప్రశాంత్ కుమార్, పాడి లోవరాజు, అశోక్ లాల్, కాకర స్వామి నాయుడు, అటవీ శాఖ సిబ్బంది లక్ష్మణ్, గంగరాజు పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీకే వీధిలో ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 9:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రాంలో కళ్యాణ మండపం వద్ద ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం, మరియు జేఏసీ, అన్ని రాజకీయ పక్షాల నాయకులు, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివాసి సంప్రదాయానికి ఉట్టిపడేలా గిరిజన నృత్యాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోచేలా రామకృష్ణ మాట్లాడుతూ గిరిజన హక్కులు చట్టాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ, 1/70 చట్టం, ఐదవ షెడ్యూల్ ఏరియాలో గిరిజనుల హక్కుల పరిరక్షణ కొరకు కృషి చేయాల్సిన బాధ్యత అందరికీ ఉందని అన్నారు. జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముట్టడం రాజబాబు మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని తెలిపారు. గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. డిప్యూటీ తహసిల్దార్ దుమంతి సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు చదువుకు ప్రాధాన్యతను ఇవ్వాలని, చదువుకొని గిరిజన హక్కులు చట్టాల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పాతూని రామరాజు మాస్టారు, పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు దొంద కాళేశ్వరరావు మాస్టారు, గిరిజన ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి కొర్ర మల్లేశ్వరరావు, జేఏసీ మండల కన్వీనర్ కొర్ర బలరాం, స్థానిక సర్పంచ్ సుభద్ర, ఎంపీటీసీ రీమేల రాజేశ్వరి, సీనియర్ ఉపాధ్యాయులు సేవా రాజారావు, పిఆర్టియు ప్రధాన కార్యదర్శి ఎస్కె వసంత్ కుమార్,పేసా మండల ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు,జేఏసీ నాయకులు రీమేలపాల్, లకే రామచంద్రుడు, నీలకంఠం, బిజెపి నాయకులు శేఖర్, బోండ్ల చిరంజీవి, వైసిపి నాయకులు నారాయణ వంతల చంటిబాబు, డిటిఎఫ్ ఉపాధ్యక్షులు ఎస్ వినోద్ కుమార్, ఎం.ఎస్.ఓ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు ఊలం చిన్నయ్య పడాల్, ఉపాధ్యాయులు సన్యాసిరావు చల్లంగి, ఉప సర్పంచ్ రాంబాబు, పేసా నాయకులు భూపతి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.






# జెర్రెలలో ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు



**..గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 9:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జెర్రిల పంచాయతీలో మొదటిసారిగా ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ దినోత్సవంలో నాయకులు,ఉద్యోగస్తులు,మహిళలు, ప్రసంగిస్తూ ప్రపంచ స్థానిక ప్రజల హక్కులను కాపాడటానికి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీన ఆదివాసి దినోత్సవం జరుగుతుందని అన్నారు. ఆనాడు డిసెంబర్ 1992లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1993 వ సంవత్సరంలో అంతర్జాతీయ దినోత్సవం గా ప్రకటించిందని 1994 డిసెంబర్ 23న జరిగిన 49 / 214% తీర్మానం ద్వారా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 9న ఆదివాసి దినోత్సవం జరపాలని ఆమోదించిందని అన్నారు. దేశంలో 104 మిలియన్ల ఆదివాసులు రాజ్యాంగం లో షెడ్యూలు తెగల ఎస్టీలుగా జాబితా చేయబడింది గుర్తు చేశారు. ఆర్టికల్ 46 ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలు,విద్యా మరియు ఆర్థిక ప్రయోజనాలను ప్రోత్సహించటం సామాజిక న్యాయం ఆర్టికల్ 350 ప్రకారం విభిన్న భాషలు లిపిలి లేదా సంస్కృతులను హక్కులను గుర్తిస్తాయని అన్నారు. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు, హక్కులు చట్టాలు, తెలుసుకోవడానికి ఈ ఆదివాసి దినోత్సవం ఉపయోగపడుతుందని అని అన్నారు. ఈ ఆదివాసి దినోత్సవం సందర్భంగా జర్రెల పంచాయతీ గిరిజన ప్రాంత ఆదివాసులు జర్రెల పంచాయితీ ఆసుపత్రి లో మందులు కొరత ఉండటం చేత ఈ సమస్యకు పరిష్కారం కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి మూడు పంచాయతీల యావన్మంది ఆదివాసులు తీర్మానం చేసి రిజిస్టర్ పోస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ( బి ఎస్ 4 )సంఘ సభ్యులు. భీమ్ సుందర్ కిరణ్ అలాగే (హ్యూమన్ రైట్స్ )సభ్యులు బాలకృష్ణ చంటిబాబు. గ్రామపంచాయతీ ఆదివాసి సభ్యులు. పొత్తురు విష్ణుమూర్తి,సిక్కుడు అశోక్ ముర్ల సంతోష్ అడప విష్ణుమూర్తి విరోజి నాగరాజు అడపా లోవ కుమారి రెమెల బుజ్జిబాబు జోబా స్వామినాథం, కొండబాబు. భగవాన్ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారికి పంచామృత అభిషేకాలు.




**గాజువాక : పెన్ పవర్, ఆగస్టు09** జీవీఎంసీ 65 వ వార్డు భానోజీ కాలనీ రాజీమార్గంలో కొండపై కొలువై ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి పండగలో భాగంగా శ్రీ సత్తెమ్మ తల్లి కమిటీ ఆధ్వర్యంలో సత్తెమ్మ తల్లి అమ్మవారి పండగ మహోత్సవం సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకాలతో అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు పాల్గొని అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించారు వేలాదిమంది మహిళలతో అమ్మవారికి క్షీరాభిషేకం జరిగింది. అనంతరం వార్డ్ కార్పొరేటర్ మాట్లాడుతూ సత్తెమ్మ తల్లి అమ్మవారు అంటే కోరిన కోరికలు తీర్చే కల్పవలెనని ఆ తల్లి పండగ ప్రతి సంవత్సరం సత్తెమ్మ తల్లి కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహిస్తారని అంతేకాకుండా అమ్మవారి పండగ మూడు రోజులు జరుగుతుందని మూడు రోజులు కూడా అమ్మవారికి పండగను రంగ రంగ వైభవంగా నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ సూరిశెట్టి శివ. గౌరవ అధ్యక్షుడు శరగడం ఆది వెంకట సత్యనారాయణ. అధ్యక్షులు పెంటకోట వెంకట సత్యనారాయణ. ప్రధాన కార్యదర్శి శరగడం వెంకటరమణ. కోశాధికారి శరగడం కోటి. ఉత్సవ కమిటీ పర్యవేక్షకులు దొడ్డి రమణ ,మద్దాల అప్పారావు. మళ్ల అప్పలనాయుడు. కోయిలాడ పెద్ద అప్పారావు. కోయిలాడ రమణజి. బిసెట్టి సింహాచలం నాయుడు. కాండ్రేగుల హరినాథ్ మల్ల నర్సింగ్ రావు మల్లా సత్తిబాబు. మల్ల సంతోష్ కుమార్ కాండ్రేగుల నర్సింగ్ రావు మల్లా రామ్మోహన్ కోయిలాడు సంతోష్ కుమార్ మల్ల ఆదినారాయణ. వార్డు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# జీవో నెం3పై స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన బొబ్బిలి లక్ష్మణ్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 9:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నాడు పాడేరులో పర్యటించినప్పటికీ జీవో నెంబర్ 3 మీద పాడేరు సభలో స్పష్టమైన హామీ ఎందుకు ఇవ్వలేదని వైఎస్సార్సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్ ప్రశ్నించారు. ఆదివాసి నిరుద్యోగ యువత జీవో నెంబర్ మూడు మీద స్పష్టమైన హామీ కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తే తీవ్ర నిరాశకు ముఖ్యమంత్రి గురి చేశారు అని అభ్యంతరం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అన్న మాట మీద ఎప్పుడూ నిలబడలేదని గిరిజన ప్రజలు వైసిపి కి పట్టం కట్టారని, ఈ కూటమి ప్రభుత్వం నిరుద్యోగులపై కక్ష కట్టిందని లక్ష్మణ్ ఉద్ఘాటించారు.

# వైకుంఠ వెంకటేశ్వర స్వామి మహాభిషేకం పంచామృత అభిషేకాలు

**గాజువాక : పెన్ పవర్ , ఆగస్టు09** జీవీఎంసీ 65 వ వార్డు పరిధి వాంబే కాలనీ గరుడాద్రి కొండపై కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ నక్షత్రంస్వామివారి జన్మ నక్షత్రం శ్రావణ పౌర్ణమిపురస్కరించుకొని ఉదయం 4 గంటల నుండి మహాభిషేకం పంచామృత అభిషేకలు నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో స్వామివారి జన్మ నక్షత్రం నాడు స్వామివారికీ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా అఖిలభారత పూర్వ మాజీ సైనికులు సీఎస్కె ప్రసాద్ , కల్నల్ రాంబాబు హాజరయ్యారు వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన రెండవ ఆలయముగా గరుడాద్రి కొండపై వెలిసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం స్వామి వారికి పంచామృత అభిషేకాలతో పాటు వివిధ రకాల పళ్ళ రసాలు కుంకుమ పూజలు ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి శ్రీనివాస ఆచార్యులు చే మహాభిషేకం నిర్వహించడం జరిగినది. అనంతరం ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద్ వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ఎ కె పాండే, అద్దాల హనుమంతరావు, పాపారావు, సంజయ్ సింగ్, పార్వతీ నాయుడు, పెంటకోట రాజు, లాభాల భవాని,దేవి టీచర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించాల్సిందిగా కోరడమైనది.





# 'శాంతి నిర్మాత'... ట్రంప్ ను పొగిడేందుకు ఇద్దరు దేశాధినేతలు పోటీ!



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు నోబెల్ శాంతి బహుమతి యావ రోజు రోజుకీ పెరిగిపోతున్నట్లు కనిపిస్తున్న సంగతి తెలిసిందే! ఇప్పటికే పాకిస్థాన్ నుంచి ఈ మేరకు మద్దతు దొరకగా.. ఇరాన్ – ఇజ్రాయెల్ యుద్ధం ఆగిన తర్వాత ట్రంప్ మరోసారి ఆ టాపిక్ ఎత్తారు. ఈ క్రమంలో మరో ఇద్దరు దేశాధినేతలు ఈ ప్రతిపాదన తీసుకురాగా.. ఈ క్రమంలో ట్రంప్ ని పొగిడే విషయంలో పోటీపడటం గమనార్హం.అవును... రెండు దీర్ఘకాల ప్రత్యర్థుల మధ్య ట్రంప్ చారిత్రాత్మక శాంతి ఒప్పందం చేయించారు. ఇందులో భాగంగా... అర్మేనియ, అజర్ బైజాన్ మధ్య తాజాగా వైట్ హౌస్ లో ఈ మేరకు సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా... అర్మేనియన్ ప్రధాన మంత్రి నికోల్ పషిన్యన్, అజర్ బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలీయేవ్.. సంయుక్తంగా నోబెల్ శాంతి బహుమతి కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు మద్దతు ఇచ్చారు.ఈ సందర్భంగా స్పందించిన అజర్ బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలీయేవ్.. "అధ్యక్షుడు ట్రంప్ కాకపోతే ఎవరు నోబెల్ శాంతి బహుమతికి అర్హులు?" అని ప్రశ్నించగా.. ట్రంప్ ను "శాంతి నిర్మాత"గా అభివర్ణించారు అర్మేనియా ప్రధాని పషిన్యన్. ఈ సందర్భంగా... అమెరికా అధ్యక్షుడు "నోబెల్ కు అర్హులు" అని అన్నారు.ఈ సందర్భంగా స్పందించిన ట్రంప్... ఈ తాజా ఒప్పందం అర్మేనియా, అజర్ బైజాన్ లను అన్ని పోరాటాలను శాశ్వతంగా ఆపడానికి, వాణిజ్యం, దౌత్య సంబంధాలను తెరవడంతోపాటు ఒకరి సార్వభౌమత్వాన్ని మరొకరు గౌరవించడానికి కట్టుబడి ఉందని ప్రకటించారు. ఇకపై రెండు దేశాలు గొప్ప సంబంధాన్ని కలిగి ఉంటాయని.. విశ్వాసం వ్యక్తం చేశారు.

**ఏమిటీ అర్మేనియా – అజర్ బైజాన్ వివాదం?:**

క్రైస్తవులు అధికంగా నివసించే అర్మేనియా, ముస్లింలు అధికంగా నివసించే అజర్ బైజాన్ వివాదాస్పద నాగోర్నో – కరాబాఖ్ ప్రాంతంపై రెండు యుద్ధాలు చేశాయి. ఈ ప్రాంతాన్ని 2023 దాడిలో అజర్ బైజాన్ తిరిగి స్వాధీనం చేసుకుంది. దీంతో... సుమారు 1,00,000 కంటే ఎక్కువ మంది అర్మేనియన్లు వలస వెళ్లారు.

**ట్రంప్ ను నామినేట్ చేసిన పాకిస్తాన్!:**

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్ – పాక్ మధ్య జరిగిన ఘర్షణల సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాత్మక దౌత్య జోక్యాన్ని ప్రశంసిస్తూ.. 2026 నోబెల్ శాంతి బహుమతికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను నామినేట్ చేసింది ఇస్లామాబాద్. మరోవైపు భారత్ %-% పాక్ మధ్య సీజ్ ఫైర్ లో మూడో దేశం పాత్ర లేదని ఢిల్లీ స్పష్టం చేసింది.

**ట్రంప్ నోబెల్ బహుమతికి ఇజ్రాయెల్ మద్దతు!:**

ఇటీవల ట్రంప్ ను నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేశారు ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు. ఈ సందర్భంగా స్పందించిన ఆయన... ఒక ప్రాంతం తర్వాత మరొక ప్రాంతంలో శాంతిని నెలకొల్పడంలో ట్రంప్ చేసిన కృషి అపారమన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ ను నోబెల్ శాంతి బహుమతికి ఇజ్రాయెల్ నామినేట్ చేస్తోందని తెలిపారు. ఇదే క్రమంలో... ట్రంప్ కు శాంతి బహుమతికి కంబోడి ప్రధాని హున్ మానెట్ మద్దతు ప్రకటించారు. థాయిలాండ్ తో కంబోడియా కు ఉన్న సరిహద్దు వివాదాన్ని పరిష్కరించిన నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

ఈ క్రమంలో తాజాగా అర్మేనియా, అజర్ బైజాన్ దేశాధినేతలు ట్రంప్ కు నోబెల్ శాంతి బహుమతి విషయంలో మద్దతు తెలిపారు.

# ధర్మస్థలపై సీపీఐ నారాయణ షాకింగ్ వ్యాఖ్యలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** కర్ణాటకలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన ధర్మస్థల మిస్టరీ కేసులో ఇటీవల కీలక పరిణామం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ ధర్మస్థల పరిసరాల్లో పలువురు మహిళలను, బాలికలను కడతేర్చారన్న ఆరోపణలు రాష్ట్రాన్ని కుదిపేస్తున్న వేళ.. రంగంలోకి దిగిన 'సిట్' పరిశోధనల్లో పుర్రెలు, ఎముకలు వెలుగు చూడటం సంచలనం సృష్టిస్తోంది. ఈ సమయంలో సీపీఐ నారాయణ షాకింగ్ వ్యాఖ్యలు చేశారు.

అవును... కర్ణాటకలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన ధర్మస్థల మిస్టరీ కేసు తీవ్ర సంచలనంగా మారిన వేళ ఈ వ్యవహారంపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందిస్తూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... ఆ ట్రస్ట్ చైర్మన్, సభ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 500 మంది అమ్మాయిలపై లైంగిక దాడి చేసి, హత్య చేసి పూడ్చి పెట్టారంటూ ఆరోపణలు చేశారు.

ఈ సందర్భంగా... కర్ణాటకలోని ధర్మస్థల ట్రస్ట్ ఒక కుటుంబం చేతిలో ఉందని.. ఆ ట్రస్ట్ కు ఏడాదికి రూ.100 కోట్లు ఆదాయం వస్తుందని.. ఈ నేపథ్యంలో ఆ ట్రస్ట్ చైర్మన్, సభ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని.. ట్రస్ట్ ను ఎండోమెంట్ విభాగం స్వాధీనం చేసుకోవాలని నారాయణ తాజాగా తిరుమలలో మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు.

ఈ నేపథ్యంలోనే... 500 మందిపై లైంగిక దాడి చేసి హత్య చేసి పూడ్చి పెట్టారని సంచలన ఆరోపణలు చేశారు. అక్కడ తవ్వే కొద్దీ పుర్రెలు, ఎముకలు బయటపడుతున్నాయని.. అసలు అది దేవస్థానమా లేక స్మశాన వాటికా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా... కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి సిట్ వేశారని.. అదే మరో ప్రభుత్వం అయితే ఇది బయటకు వచ్చేది కాదని అన్నారు.

**సుప్రీం కీలక నిర్ణయం!:**

మరోవైపు.. ధర్మస్థలలో సిట్ చేపట్టిన కార్యాచరణకు, తమకు సంబంధాన్ని అంటగడుతూ కొన్ని ప్రచార మాధ్యమాలు, యూట్యూబర్లు చేస్తున్న ప్రచారాన్ని అడ్డుకోవాలని కోరుతూ ఆలయ ప్రముఖుడు హర్షేంద్ర కుమార్ హెగ్డే వేసుకున్న పిటిషన్ ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ప్రచార మాధ్యమాలను నియంత్రించాలని పదేపదే కోర్టులను ఆశ్రయించవలసిన అవసరం ఏముందని ప్రశ్నించింది.

# వెబ్ సిరీస్ చూస్తూ బెంగళూరులో ఉరేసుకున్న 14 ఏళ్ల బాలుడు.. ఆ వెబ్ సిరీస్ ఇదే!

**హైదరాబాద్ పెన్ పవర్:** సినిమాల ప్రభావం అటు యువత పైన ఇటు పిల్లల పైన ఏ విధంగా ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. ముఖ్యంగా సినిమాలు సమాజానికి ఉపయోగపడే మంచి సందేశాన్ని ఇవ్వాలి అని ఇప్పటికే ఎంతోమంది నిపుణులు తెలియజేశారు. కానీ వినోదం కోసం ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమాలు, వెబ్ సిరీస్ ల కారణంగా యువతలో చాలా మార్పులు వస్తున్నాయి. అయితే ఆ మార్పు ఇప్పుడు ఏకంగా ప్రాణాలు బలి తీయడానికి కూడా వెనకాడడం లేదు అని తెలిసి అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

అసలు విషయంలోకి వెళ్తే.. బెంగళూరులో ఒక వెబ్ సిరీస్ ని చూస్తూ 14 ఏళ్ల బాలుడు ఉరి వేసుకోవడం సంచలనంగా మారింది. మరి ఆ వెబ్ సిరీస్ ఏంటి? అందులో ఏముంది? ఆ బాలుడు ఉరి వేసుకోవడానికి ప్రేరేపించిన అంశాలు ఆ వెబ్ సిరీస్ లో ఏమున్నాయి? అసలేం జరిగింది? అనే విషయాలు ఇప్పుడు వైరల్ గా మారుతున్నాయి. మూడు రోజుల క్రితం బెంగళూరులోని చెన్నమ్మనకెరె అచ్చుకట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో 14 సంవత్సరాల బాలుడు గంధర్ 'డెత్ నోట్' రాసి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయంతో అటు కుటుంబ సభ్యులే కాదు ఇటు యావత్ సినీ ప్రేమికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తమ ఇంట్లో ఎలాంటి సమస్యలు లేవు అని , తండ్రి , తల్లి, అన్నయ్యతో చాలా సంతోషంగా ఉన్న ఆ బాలుడు అకస్మాత్తుగా ఉరివేసుకోవడం ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఇకపోతే ఆ బాలుడు ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు మాత్రం డెత్ నోట్లో పేర్కొనలేదు. ఇక రంగంలోకి దిగిన పోలీసులు పూర్తి విచారణ జరపగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఆ డెత్ నోట్ లో "నేను స్వర్గానికి వెళ్తున్నాను.. నాకోసం ఎవరూ ఏడవకండి. గుడ్ బాయ్ అమ్మ" అంటూ చాలా చక్కగా రాసి 14 ఏళ్ల బాలుడు ఆత్మహత్య చేసుకోవడం గమనార్హం. ఇక పూర్తి వివరాల్లోకి వెళితే.. అందరితో కలిసి రాత్రి భోజనం చేసిన గంధర్ తన పెంపుడు కుక్క రాఖీతో కలిసి గదిలోకి వెళ్లిపోయాడట. ఆ తర్వాత అన్నయ్య గిటార్ ను మంచం మీద



ఉంచి.. దానిపై కప్పుకొని తానే పడుకున్నట్లు అనిపించేలా చేశాడు. ఆగస్టు 4న ఉదయం 6 గంటలకు వాళ్ళ అన్నయ్య వచ్చి చూస్తే మంచం మీద గిటార్ ఉంది. కానీ గిటారు వేలాడదీసే చోట గంధర్ ఉండడం చూసి ఆశ్చర్యపోయారట. ముఖ్యంగా తల్లి సవిత జానపద గాయని, కళాకారిణి కూడా.. తండ్రి సంగీత కళాకారుడు.. శుక్రవారం ఒక కార్యక్రమం నిమిత్తం ఆస్ట్రేలియా వెళ్లారు. తల్లి దూరంగా ఉన్నప్పుడే గంధర్ ఇలా ఆత్మహత్య చేసుకున్నారు.

అంతేకాదు అతడు రాసిన డెత్ నోట్ లో ఉన్న అంశాలు చూసి అందరూ నోరెళ్ళ పెడుతున్నారు. "అందులో ప్రియమైన కుటుంబ సభ్యులారా.. ఈ లేఖ చదువుతున్నప్పుడు ఎవరు కూడా ఏడవద్దు. అప్పటికే నేను స్వర్గంలో ఉంటాను. దయచేసి నన్ను మళ్ళీ తప్పుగా అర్థం చేసుకోవద్దు. ప్రస్తుతం మీ పరిస్థితి ఎలా ఉందో నాకు తెలుసు. బాధగా ఉంటుంది. ఈ ఇల్లు బాగుండాలని నేను ఈ నిర్ణయం తీసుకున్నాను. మిమ్మల్ని ఇబ్బంది పెట్టను. నేను మీకు బాధ కలిగించాను. కానీ మిమ్మల్ని బాధ పెట్టడం నా ఉద్దేశం కాదు. నా మీద కోపం ఉంటే క్షమించండి. 14 సంవత్సరాలు బ్రతకడం సంతృప్తిగా ఉంది. నేను సంతోషకరమైన క్షణాలను గడిపాను. స్వర్గంలో సంతోషంగా ఉన్నాను. నా స్కూల్ స్నేహితులకు కూడా ఈ విషయం చెప్పండి " అంటూ డెత్ నోట్ లో రాశాడు.

అయితే 14 ఏళ్లకే ఇంత స్పష్టంగా డెత్ నోట్ రాయడం అందర్నీ సందేహానికి గురిచేసింది. దీంతో వారు గందర్ ఇంటర్నెట్ సెర్చ్ హిస్టరీ, అతడు చూస్తున్న వెబ్ సిరీస్ మొదలైన వాటి వివరాలు తీసుకోగా.. అందులో ఆశ్చర్యపరిచే మరో విషయం బయటపడింది. డెత్ నోట్ అనే ఒక జపనీస్ సీరీస్ అన్ని ఎపిసోడ్లను క్రమం తప్పకుండా చూసేవాడట. అంతేకాదు ఆ వెబ్ సిరీస్ లోని ఒక పాత్ర చిత్రాన్ని కూడా గంధర్ తన గదిలో గీసినట్లు అక్కడ తెలుస్తోంది. పైగా అన్ని సీరియస్లకు సంబంధించిన పోస్టర్లను కూడా తన గది గోడలపై అంటించాడు. ఇక ఈ సిరీస్ ను నాన్ స్టాప్ గా చూస్తున్న గంధర్.. ఈ డెత్ నోట్ రాయడానికి ప్రేరణగా మారిందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మంగా కథ ఆధారంగా 37 ఎపిసోడ్లతో జపనీస్ సీరీస్ ని 2006 నుండి 2007 వరకు ప్రసారం చేశారు. ముఖ్యంగా ఈ వెబ్ సిరీస్ చూసిన చిన్నపిల్లల్లో డిప్రెషన్, అనవసరమైన సాహసాలు, ఆత్మహత్య ఆలోచనలు వంటివి ప్రపంచవ్యాప్తంగా కనిపించాయి. ఇప్పుడు గంధర్ ఆత్మహత్య చేసుకోవడానికి కారణం కూడా ఈ డెత్ నోటు వెబ్ సిరీస్ ఏమో అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# నియోజకవర్గం టాక్: కొన్ని ఫుల్లు- కొన్ని నిల్లు!



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయం ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఎప్పటికప్పుడు మారిపోతూ ఉంటుంది. నాయకుల తీరు, పార్టీల తీరును.. వారు వ్యవహరించే విధానాలను బట్టి రాజకీయాలు ఆధారపడి ఉంటాయి. నియోజకవర్గాల్లోనూ ఇలాంటి పరిస్థితే ఉంటుంది. ఇక, నాయకుల తీరు తెన్నులు.. నియోజకవర్గాన్ని బట్టి మారుతూ ఉంటా యి. అయితే.. కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో రాజకీయాలు ఫుల్లుగా ఉన్నాయి. దీనికి కారణం.. అక్కడ నాయకులకు కొరత లేదు. కానీ, మరికొన్ని నియోజకవర్గాల్లో మాత్రం నాయకుల కొరత వెంటాడుతోంది. ఈ పరిస్థితి ప్రతిపక్షం వైసీపీకి మాత్రమే పరిమితం కాలేదు. టీడీపీకి కూడా ఎదురైంది. గత ఎన్నికల్లో విజయం దక్కించుకున్నవాటిలోనూ.. వచ్చే ఎన్నికల నాటికి నాయకులను మార్చే ప్రయత్నం చేయాలని తాజాగా చంద్రబాబు నిర్ణయించుకున్నారు. ఎన్నికలకు ముందు అప్పటికప్పుడు కాకుండా.. ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తే.. మరుసటి ఎన్నికల్లోనూ విజయం దక్కించుకునేందుకు అవకాశం ఉంటుందని చంద్రబాబు తలపోస్తున్నారు. ఇలాంటి నియోజకవర్గాలు చాలానే ఉన్నాయి. ఆయా నియోజకవర్గాల్లో నాయకులు వచ్చే ఎన్నికల నాటికి తప్పుకొనే అవకాశం ఉంటుందని అంచనా ఉంది. ఇలా మార్పు దిశగా అడుగులు వేస్తున్న నియోజకవర్గాల్లో కొందరు వివాద రహితులు ఉన్నారు. మరికొందరు వివాదాలతోనూ ఉన్నారు. ఉదాహరణకు రాజమండ్రి రూరల్. ఇక్కడ నుంచి చివరి సారి.. అంటూ గత ఎన్నికల్లో బుచ్చయ్య చౌదరి సీటు తెచ్చుకున్నారు. ఈయన వివాద రహితుడే. అయితే.. వచ్చే ఎన్నికల నాటికి వయసు రీత్యా ఈయనను తప్పించి.. ఈ సీటును జనసేనకు ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

ఇక, చిత్తూరు జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే వివాదంలో చిక్కుకున్నారు. ఈయన ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ.. ఇక్కడ వేరే నాయకులకు పార్టీ బాధ్యతలు అప్పగించింది. దీంతో వచ్చే ఎన్నికల నాటికి ఈయన ఉన్నా.. లేకున్నా.. మార్పు ఖాయం. ఇక, ఇదేసమయంలో కొన్ని నియోజకవర్గాల్లో లెక్కకు మిక్కిలిగా నాయకులు ఉన్నారు. మైలవరం వంటివి ఈ జాబితాలో ఉన్నాయి. గత ఎన్నికల్లో త్యాగాలు చేసిన వారు ఉన్నారు. వాస్తవానికి 2029 ఎన్నికల నాటికి నియోజకవర్గాల పెంపు జరిగితే.. ఇబ్బందులు ఉండవు. లేకపోతే.. మాత్రం మరోసారి నాయకులకు , పార్టీలకు కూడా ఇబ్బందులు తప్పవన్న చర్చ సాగుతోంది.

# మినమం 50వేలు ఉండాలి.. ఖాతాదారులకు ఐసీఐసీఐ షాక్




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకులలో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంక్, సేవింగ్స్ ఖాతాదారులకు పెద్ద షాక్ ఇచ్చింది. సాధారణంగా చాలా బ్యాంకులు మినిమమ్ బ్యాలెన్స్ నిబంధనలను సడలించడమో లేదా రద్దు చేయడమో చేస్తుండగా, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం దీనికి విరుద్ధంగా వ్యవహరించింది. కొత్తగా ఖాతా తెరవాలనుకునే కస్టమర్ల కోసం మినిమమ్ బ్యాలెన్స్ పరిమితులను భారీగా పెంచింది. ఈ కొత్త నియమాలు 2025 ఆగస్టు 1 నుండి అమల్లోకి వస్తాయి.

**పెరిగిన మినిమమ్ బ్యాలెన్స్ పరిమితులు**

కొత్త నిబంధనల ప్రకారం, ఐసీఐసీఐ బ్యాంక్‌లో కొత్తగా సేవింగ్స్ ఖాతా తెరిచే కస్టమర్లు వివిధ ప్రాంతాల ఆధారంగా కింది విధంగా కనీస బ్యాలెన్స్‌ను నిర్వహించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు ?10,000 ఉన్న కనీస సగటు బ్యాలెన్స్ ఇకపై ?50,000కు పెరుగుతుంది.ప్రస్తుతం ?5,000 ఉన్న పరిమితి ?25,000కు చేరుకుంటుంది. ఇక్కడ ?2,500 ఉన్న కనీస బ్యాలెన్స్ ?10,000కు పెరిగింది. ఈ కొత్త నిబంధనలు కేవలం 2025 ఆగస్టు 1 లేదా ఆ తర్వాత కొత్తగా ఖాతా తెరిచే వారికి మాత్రమే వర్తిస్తాయి. ఇప్పటికే ఐసీఐసీఐ బ్యాంక్‌లో సేవింగ్స్ ఖాతా ఉన్నవారికి ఈ మార్పుల వల్ల ఎటువంటి ప్రభావం ఉండదు.

**మినిమమ్ బ్యాలెన్స్ లేకపోతే భారీ జరిమానా**

ఒకవేళ కొత్త కస్టమర్లు ఈ కనీస సగటు బ్యాలెన్స్‌ను నిర్వహించడంలో విఫలమైతే, బ్యాంక్ వారిపై భారీగా జరిమానాలు విధిస్తుంది. బ్యాంకింగ్ చరిత్రలోనే ఇది అత్యధిక మినిమమ్ బ్యాలెన్స్ నిబంధనగా పరిగణించవచ్చు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా చాలా బ్యాంకులు డిజిటల్ లావాదేవీలు, జీరో బ్యాలెన్స్ ఖాతాలను ప్రోత్సహిస్తున్న సమయంలో ఐసీఐసీఐ బ్యాంక్ తీసుకున్న ఈ నిర్ణయం వినియోగదారులపై అదనపు ఆర్థిక భారం మోపనుంది.

**ఇతర బ్యాంకుల పరిస్థితి**

ఐసీఐసీఐ బ్యాంక్ తీసుకున్న ఈ నిర్ణయం ఇతర బ్యాంకుల విధానాలకు పూర్తిగా భిన్నంగా ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ?10,000 మినిమమ్ బ్యాలెన్స్‌ను అమలు చేస్తోంది. యాక్సిస్ బ్యాంక్ ఇదే ప్రాంతాల్లో ?12,000 పరిమితిని నిర్వహిస్తోంది. అయితే, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%బాదీ×%), పంజాబ్ నేషనల్ బ్యాంక్ (%బాచీదీ%), బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్ వంటి ప్రభుత్వ రంగ బ్యాంకులు మాత్రం మినిమమ్ బ్యాలెన్స్ నిబంధనలను పూర్తిగా రద్దు చేశాయి.

**వినియోగదారులపై ప్రభావం**

ఐసీఐసీఐ బ్యాంక్ తీసుకున్న ఈ నిర్ణయం మధ్యతరగతి ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, కొత్తగా బ్యాంకింగ్ వ్యవస్థలోకి అడుగుపెట్టేవారికి తీవ్ర ఒత్తిడిని కలిగించవచ్చు. నేడు చాలా మంది కస్టమర్లు సులభమైన బ్యాంకింగ్, తక్కువ నిర్వహణ ఛార్జీలను కోరుకుంటున్నారు. అలాంటి సమయంలో ఇంత భారీగా మినిమమ్ బ్యాలెన్స్ పెంచడం వల్ల కొత్త కస్టమర్లు ఐసీఐసీఐ బ్యాంక్‌కు బదులుగా ఇతర ప్రభుత్వ లేదా ప్రైవేట్ బ్యాంకులను ఆశ్రయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

ఈ నిర్ణయం వెనుక బ్యాంక్ ఉద్దేశ్యం ఇంకా స్పష్టంగా తెలియకపోయినా, ఈ కనీస నిల్వ పెంపు ప్రైవేట్ బ్యాంకింగ్ రంగంలో ఒక రికార్డుగా నిలిచిపోతుంది. దీనిపై కస్టమర్ల నుంచి ఎలాంటి స్పందన వస్తుందో వేచి చూడాలి.

# క్రెడిట్ కార్డ్ పేమెంట్ ఈఎంఐ గా మార్చుకుంటే వడ్డీ తగ్గుతుందా..? పూర్తి వివరాలు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ కాలంలో ఉద్యోగం ఉన్న ప్రతి ఒక్కరికీ ఒకటి లేదా రెండు క్రెడిట్ కార్డ్స్ ఉండటం సర్వ సాధారణంగా మారిపోయింది. మొదట్లో వద్దంటూనే కార్డ్ తీసుకునే చాలా మంది ఆ తర్వాత అనవసరమైన ఖర్చులతో ఆర్థికంగా క్రమశిక్షణ కోల్పోతుంటారు. కానీ అత్యవసరాల్లో లేదా జాగ్రత్తగా వాడుకునే వ్యక్తులకు క్రెడిట్ కార్డ్ పెద్ద వరం. కార్డును మనం కంట్రోల్ చేస్తే లైఫ్ హ్యాపీ కానీ.. కార్డే మనల్ని కంట్రోల్ చేస్తుంటే మాత్రం కష్టాలు తప్పవు. చాలా మంది కార్డ్ ఉందికదా అని అవసరమైనవి, అనవసరమైనవి అన్నీ కొనేసి తీరా బిల్ వచ్చాక దానిని కట్టలేక ఇబ్బంది పడుతుంటారు. అప్పుడే క్రెడిట్ కార్డ్ కంపెనీలు మీకు కాల్ చేసి సార్ బ్యాలెన్స్ మొత్తాన్ని ఈఎంఐగా మార్చుకోండి అంటూ సూచిస్తుంటాయి. క్రెడిట్ కార్డ్ సంస్థలు ఉచితంగా అందించే గడువు తర్వాత చెల్లించని ఔట్ స్టాండింగ్ మొత్తంపై రోజువారీ లెక్కన వడ్డీ వేస్తుంటాయి. అయితే ఈఎంఐగా దానిని మార్చుకుంటే ఏమైనా బెనిఫిట్ ఉంటుందా అనే విషయం ఇప్పుడు తెలుసుకుందాం.. బిల్లు చెల్లించాల్సిన తేదీని మిస్ అయితే క్రెడిట్ కార్డ్ ఔట్ స్టాండింగ్ మొత్తంపై రోజువారీ చొప్పున వడ్డీని లెక్కిస్తుంది క్రెడిట్ కార్డ్ ఇచ్చిన సంస్థ. ఒక వేళ మీరు చెల్లించాల్సిన మొత్తాన్ని ఈఎంఐ కిందికి మార్చుకున్నా సరే ఇదే విధానాన్ని పాటిస్తుంది కంపెనీ. పైగా మీరు చెల్లించాల్సిన మొత్తాన్ని పెండింగ్ లో ఉంచి కొత్తగా కార్డ్ నుంచి డబ్బు ఖర్చు చేస్తే దీనిపై కూడా రోజువారీ లెక్కన కార్డ్ సంస్థలు వడ్డీని లాగేస్తాయని గుర్తుంచుకోండి. ఈఎంఐ కిందికి మార్చటం ద్వారా కేవలం మీరు దానిని క్రమశిక్షణగా చెల్లించటానికి వీలు కల్పించబడుతుందే తప్ప వడ్డీ విషయంలో మాత్రం ఎలాంటి మార్పులు ఉండవని గుర్తుంచుకోండి. అందుకే క్రెడిట్ కార్డ్ వాడేటప్పుడు దానిని తిరిగి చెల్లించే స్థోమత ఉన్నంత వరకు లిమిట్ వాడటం మంచిది. బిల్లింగ్ సైకిల్ సమయంలో మొత్తం చెల్లించటం మంచిది. మినిమం డ్యూ చెల్లిస్తే కూడా పేమెంట్ చేయని మొత్తానికి కార్డ్ సంస్థలు రోజువారీ చొప్పున వడ్డీని మీ నుంచే వసూలు చేస్తాయని తెలుసుకోండి. పైగా ఇలా చేయటం వల్ల మీ క్రెడిట్ స్కోర్ కూడా దెబ్బతినే ప్రమాదం ఉందని గమనించండి. క్రెడిట్ కార్డ్ సంస్థలు 3 రూపాయల నుంచి 5 రూపాయల మధ్య వడ్డీని వసూలు చేస్తుంటాయి. ఇది పర్సనల్ లోన్ లేదా బయట వడ్డీకి తీసుకోవటం కంటే ఖరీదైనది కాబట్టి ఎట్టిపరిస్థితుల్లోనూ బిల్ సైకిల్ సమయంలో పూర్తి డబ్బు చెల్లించేలా ప్లాన్ చేసుకోవటం మంది ఆర్థిక అలవాటు.

# వంట బాలేదనే దంపతుల కేసు... హైకోర్టు సంచలన వ్యాఖ్యలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** వైవాహిక బంధానికి సంబంధించిన కేసుల్లో ఇటీవల ఉన్నత న్యాయస్థానాలు, సర్వోన్నత న్యాయస్థానాలు వెలువరిస్తున్న తీర్పులు ఎంతో ఆసక్తికరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ముంబై హైకోర్టు ఓ ఆసక్తికరమైన తీర్పు ఇచ్చింది. ఇందులో భాగంగా... వంట బాలేదని, దుస్తులు బాగా ధరించడం లేదని అంటున్నారని భార్య చేసిన ఆరోపణలపై మరింత ఆసక్తికర కామెంట్లు చేసింది.

అవును... తాజాగా ఓ జంటకు సంబంధించిన కేసులో ముంబై ఉన్నత న్యాయస్థానం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వివరాల్లోకి వెళ్తే... 2022 మార్చిలో ఓ జంటకు వివాహమైంది. అయితే.. ఏడాది తర్వాత ఆమె భర్త నుంచి దూరంగా ఉంటుంది. ఈ క్రమంలో... తనను భర్త, అత్తమామలతో పాటు భర్త తరుపు బంధువులు వేధిస్తున్నారంటూ గృహహింస కేసు పెట్టింది.వివాహం జరిగిన నెల నుంచే తాను అత్తింట్లో వేధింపులు ఎదుర్కొన్నానని.. వంట బాగా చేయడం లేదని, దుస్తులు సరైనవి ధరించడం లేదని భర్త సూటిపోటి మాటలతో వేధించాడని.. అతనికి శారీరక, మానసిక సమస్యలు ఉన్న విషయం దాచారని.. ఇంటి కొనుగోలు కోసం రూ.15 లక్షలు తేవాలని అతని కుటుంబ సభ్యులు, బంధువులు హింసించారని ఆమె ఫిర్యాదులో పేర్కొంది.ఈ క్రమంలో ఈ పిటిషన్ పై విచారణ జరిపిన ముంబై హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్.. శుక్రవారం తీర్పు వెల్లడించింది. ఈ సందర్భంగా.. "దుస్తులు సరిగా వేసుకోలేదని.. వంట సరిగా చేయలేదని తిడుతుంటాడని కొందరు భార్యలు భర్తలపై ఫిర్యాదు చేస్తుంటారు.. అయితే వీటిని మేం తీవ్రమైన క్రూరత్వంగా, వేధింపులుగా పరిగణించలేం" అని జస్టిస్ విభా కంకన్ వాడి, జస్టిస్ సంజయ్ ఏ దేశ్ ముఖ్ లతో కూడిన బెంచ్ స్పష్టం చేసింది.ఈ సందర్భంగా... వివాహానికి ముందు భర్త మానసిక, శారీరక ఆరోగ్య స్థితి గురించి తనకు చెప్పలేదని ఆమె ఆరోపిస్తుంది కానీ... ఇద్దరి మధ్య జరిగిన చాట్ రికార్డులు అసలు విషయాన్ని బయటపెట్టాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇదే క్రమంలో... ఇల్లు కొనుగోలు కోసం డబ్బు కోసం వేధించారని చెబుతోంది కానీ, అప్పటికే అతనికి ఓ ఇల్లు ఉందని.. అలాంటప్పుడ ఇంటి కోసం వేధించాల్సిన అవసరం ఆ భర్తకు ఏముందని ప్రశ్నించింది.

ఇక... వివాహ సంబంధం బలహీనపడినప్పుడే వంట బాగాలేదు, దుస్తులు బాగోలేవనే.. అతిశయోక్తులు జోడించబడతాయని.. ఇలాంటి సందర్భాల్లో కేసులు వేయడం అంటే.. చట్టాన్ని అడ్డుపెట్టకుని భర్త, అతని కుటుంబాన్ని వేధించడమే అవుతుంది అని ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ క్రమంలోనే భర్తపై నమోదైన ఎఫ్.ఐ.ఆర్.ను కొట్టేస్తున్నట్లు తీర్పు ఇచ్చింది.ఈ సందర్భంగా ఆమెకు ఇది రెండో వివాహం అనే విషయాన్ని ప్రస్థావించిన ధర్మాసనం... 2013లో విడాకులు తీసుకుని, 2022లో మరో వ్యక్తిని వివాహం చేసుకున్న పిటిషనర్... పెళ్లైన నెలకే వైవాహిక జీవితంలో వేధింపులు ఎదుర్కొన్నానని చెబుతుండటం చూస్తుంటే.. ఆమె ఆరోపణలు అతిశయోక్తితో కూడినవని తెలిపింది.

# భూమిపై ఒక్కసారిగా వరదలు ఎలా వస్తాయి.. అసలు భారీ వర్షాలకి కారణం ఏంటి..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశి జిల్లాలోని ధరాలి గ్రామంలో మేఘాల విస్ఫోటనం వల్ల భారీ విధ్వంసం చోటు చేసుకుంది. ఈ ప్రకృతి ప్రళయం చాలా మంది ప్రాణాలు కోల్పోగా, ఎంతో మంది కనిపించకుండా పోయారు. అయితే వర్షాకాలం రాగానే ఒకవైపు మనం సమ్మర్ వేడి రిలీఫ్ అవుతాం. మరోవైపు వరదలు, కొండచరియలు విరిగిపడటం లేదా పిడుగులు పడటం జరుగుతుంటాయి. అయితే క్లౌడ్ బరస్ట్ ఎలా ఏర్పడుతుందో తెలుసా..

క్లౌడ్ బరస్ట్ అనేది సహజంగా ఆకాశంలో ఏర్పడుతుంది, అది కూడా భూమి నుండి దాదాపు 15 కిలోమీటర్ల ఎత్తులో. కాబట్టి సాధారణంగా క్లౌడ్ బరస్ట్ వార్తలు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ %డ% కాశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలలో వినిపిస్తుంటాయి. కొండ ప్రాంతాలలో ఉండే ప్రజలు దాదాపు ప్రతి వర్షాకాలంలో ఇలాంటి విపత్తులను ఎదుర్కోవలసి ఉంటుంది. అసలు మేఘం ఎలా పేలుతుంది, దానికి కారణం ఏంటి అనే ప్రశ్న మీకు ఉండొచ్చు...

ఒకే చోట 20సెం.మీ కంటే ఎక్కువ వర్షం పడితే దానిని క్లౌడ్ బరస్ట్ అంటారు. దీనికి కారణం మేఘాలకు తేమ చేరకపోవడం. తేమ మేఘాలకు చేరనప్పుడు లేదా చేరుకోవడం ఆగిపోయినప్పుడు చల్లని గాలి దానిలోకి ప్రవేశిస్తుంది, తరువాత తెల్లటి మేఘాలు నల్లటి మేఘాలుగా మారి ఉరుములతో భారీ వర్షం కురుస్తాయి.

**వేడి గాలి పైకి:** వాతావరణంలో తేమ, వేడి స్థాయి పెరిగినప్పుడు మేఘాల విస్ఫోటనం జరుగుతుంది. ఇలా కొండ ప్రాంతాలలో ఎక్కువగా సంభవిస్తుంది. మేఘాల విస్ఫోటనం ప్రక్రియ సైన్స్ కి సంబంధించినది. వేడి గాలులు మేఘాన్ని పైకి తీసుకెళ్లినప్పుడు, పైన ఉన్న మేఘం చల్లని గాలిని తాకుతుంది. ఈ మేఘం తేమతో నిండి ఉంటుంది, చల్లని గాలిని తాకినప్పుడు మేఘంలో పేరుకుపోయిన తేమ లేదా నీటి ఆవిరి వేగంగా నీటి బిందువులుగా మారుతుంది తరువాత భారీ వర్షం కురుస్తుంది.కొండ ప్రాంతాలలో గాలి వేగంగా పైకి వీస్తుంది, ఇది మేఘాలను ఏర్పరుస్తుంది ఇంకా చల్లని గాలితో వర్షం పడుతుంది. వర్షాకాలంలో, తక్కువ వాయు పీడనం ఉన్న ప్రాంతాలలో వేడి, తేమతో కూడిన గాలి వేగంగా పెరుగుతుంది, ఇది మేఘాలు విస్ఫోటనం చెందే అవకాశాలను పెంచుతుంది. చల్లని ఇంకా వేడి గాలులు ఒకదానికొకటి ఢీకొంటే, మేఘాలు కూడా విస్ఫోటనం చెందుతాయి.

**క్యుములోనింబస్ మేఘాలు:** వరదలకు కారణమయ్యే మేఘాలను క్యుములోనింబస్ మేఘాలు అంటారు. ఎందుకంటే అవి భారీ వర్షాలకు కారణమవుతాయి. మేఘాలు విస్ఫోటనం చెందే ప్రక్రియలో చిన్న నీటి బిందువులు ఒకదానికొకటి ఢీకొని భారీ రూపాన్ని సంతరించుకుంటాయి. ఈ ప్రక్రియను లాంగ్ముయిర్ అవపాతం అంటారు. ఇందులో, పెద్ద వర్షపు బిందువులు చిన్న బిందువులతో కలిసి వేగంగా కిందకు వస్తాయి.

# రాఖీ పండగకు ఊరెళ్లారా..? ఈ జిల్లాల్లో భారీ వర్షాలకు ఛాన్స్.. జర జాగ్రత్త




**హైదరాబాద్ పెన్ పవర్:** రాఖీ పండగకు నగరాలు, పట్టణాల నుంచి సొంతూళ్లకు వెళ్లిన పబ్లిక్ వర్షాకాలం కావడంతో వాతావరణాన్ని కూడా ఓ కంట కనిపెట్టుకుంటూ ఉండటం మంచిది. నేడు, రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈశాన్య బంగాళాఖాతం వరకు రుతుపవన ద్రోణి కొనసాగుతుందని పేర్కొంది.

దక్షిణ కోస్తాంధ్ర తీరంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడింది. ఈ ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. పలు జిల్లాలకు భారీ వర్షాలు చెప్పిన వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.ఈరోజు అదిలాబాద్, నిర్మల్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, జగిత్యాల, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నారాయణ్ పేట్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, హన్మకొండ, మహబూబాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మిగతా అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ వాతావరణ పరిస్థితులను అనుసరించి ప్రయాణాలను ప్లాన్ చేసుకోవడం బెటర్. లేకపోతే.. భారీ వర్షంలో చిక్కుకుని ట్రాఫిక్?తో నరకం చూడటం ఖాయం.

# పండగ ప్రయాణాలకు 20% డిస్కౌంట్.. కొత్త రౌండ్ ట్రిప్ ప్యాకేజ్ తెచ్చిన భారతీయ రైల్వేస్




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో ప్రజలు ఎక్కువగా వినియోగించే ప్రయాణ సౌకర్యం రైలు. ఎక్కువ దూరం ప్రయాణాలకు దీనిని విరివిగా భారతీయులు వినియోగిస్తుంటారు. పండుగల సమయాల్లో రద్దీని తగ్గించటంతో పాటు టిక్కెట్ బుక్కింగ్స్ సులభతరం చేసేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ కొత్త ఆలోచనలతో ముందుకొచ్చింది. తాజాగా పండుగల సమయాల్లో ప్రయాణం కోసం రౌండ్ ట్రిప్ ప్యాకేజీని పైలట్ ప్రాజెక్ట్ స్టార్ట్ చేస్తున్నట్లు వెల్లడించింది. ఇది ప్రయాణికులకు డిస్కౌంట్లను అందిస్తుంది. పైగా ప్రయాణికుల రద్దీని విస్తరించేందుకు, రైళ్ల ఆక్యుపెన్సీని పెంచటానికి ఇది దోహదపడుతుందని రైల్వే శాఖ భావిస్తోంది. స్కీమ్ కింద ప్రయాణికులు నిర్ధేశించిన కాలానికి ముందు తిరుగు ప్రయాణానికి టిక్కెట్ బుక్ చేసుకున్నట్లయితే వారికి 20 శాతం బేస్ ఫేర్ రాయితీ అందిచబడనుంది.

డిస్కౌంట్ పొందాలంటే ఒక్కడే ప్రయాణికులు తన ప్రయాణంతో పాటు తిరుగు ప్రయాణానికి కూడా టిక్కెట్ బుక్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. అంటే పాసింజర్ డిటైల్స్ రెండు ప్రయాణాల్లోనూ మ్యాచ్ కావాల్సిందే. స్కీమ్ అన్ని తరగతులు అలాగే అన్ని రైళ్లకు వర్తించనుంది. స్పెషల్ రైళ్లకు కూడా ఇదే రూల్స్ వర్తిస్తాయి. అలాగే బుక్కింగ్ ఒకే విధానంలో పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది.

టిక్కెట్ బుక్కింగ్స్ ఆగస్టు 14 నుంచి ప్రారంభం అవుతాయి. అక్టోబర్ 13 నుంచి 26 వరకు రైళ్లకు ప్రయాణ టిక్కెట్లు బుక్ చేసుకునేందుకు వీలుంటుంది. వీటికి రిటర్న్ టిక్కెట్ల బుర్కింగ్ నవంబర్ 17 నుంచి డిసెంబర్ 1 వరకు అనుమతించబడుతుంది. కనెక్టింగ్ జర్నీ సదుపాయం ద్వారా రిటర్న్ టిక్కెట్లను బుక్ చేసుకోవాలి. రిటర్న్ టిక్కెట్లకు అడ్వాన్స్ రిజర్వేషన్ గడువు వర్తించదు. కేవలం రిటర్న్ టిక్కెట్లపై మాత్రమే బేస్ ఫేర్ మీద 20 శాతం తగ్గింపుకు అర్హత ఉంటుంది. వెళ్లేటప్పుడు ఏ క్లాస్ టిక్కెట్ ఎక్కడి నుంచి ఎక్కడికి కొన్నారో వచ్చేటప్పుడు కూడా అవే సెలెక్ట్ చేసుకోవాలి. ఈ స్కీమ్ కింద ఎలాంటి రీఫండ్ అందించబడదు.

# రాఖీ పండుగ ఎఫెక్ట్.. ట్రాఫిక్‌తో స్తంభించిన హైదరాబాద్.. సిటీ దాటేందుకు 2 గంటల పైనే..




**హైదరాబాద్ పెన్ పవర్:** రాఖీ పండుగ సందర్భంగా హైదరాబాద్ రోడ్లన్నీ వాహనాలతో కళకళలాడుతున్నాయి. సిటీ నుంచి జిల్లాలకు వెళ్లే రూట్లు.. నగరానికి వచ్చే రూట్లు.. ఇలా ఎటు చూసినా చీమల బారులు తీరినట్లుగా వెహికిల్స్ రద్దీతో హైవేలన్నీ నిండిపోయాయి. దీంతో అన్ని దారులలో భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. హైదరాబాద్ నగరాన్ని దాటి ఓఆర్ఆర్ వెళ్లడానికి కనీసం రెండు గంటల సమయం పడుతుండటంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వారం రోజుల పాటు ఉద్యోగాలు, పనులతో బిజీబిజీగా ఉండే హైదరాబాద్ జనాలు.. వీకెండ్ కావడం.. రాఖీ పండుగ రావడంతో సొంతూళ్లకు వెళ్తున్నారు. తోడబుట్టిన అన్నా తమ్ముళ్లకు రాఖీ కట్టేందుకు క్యూకట్టారు. మరోవైపు సిటీలో ఉన్న వాళ్లకోసం ఊళ్ల నుంచి హైదరాబాద్ చేరుకునే వారి సంఖ్య కూడా ఎక్కువగా ఉండటం.. నగరంలో పలు ఏరియాలో ఉన్న వారిని కలుసుకునేందుకు భారీగా జనాలు వెళ్తుండటంతో ఆటోలు, బస్ లు, చివరికి మెట్రో స్టేషన్లలో కూడా జనాలు కిక్కిరిసిపోయారు. రాఖీ పండగ వేళ హైద్రాబాద్ టు విజయవాడ హైవే వాహనాలతో కిక్కిరిసిపోయింది. ప్రజలు పండగకు సొంతూళ్లకు వెళు తుండటంతో RTC బస్సులు, ప్రైవేటు వెహికల్స్ భారీగా బారులుతీరాయి. LBనగర్ నుంచి వనస్థలీపురం, హయతనగర్, అబ్దుల్లాపూర్మెట్ వరకు వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఇటు వరంగల్ హైవేపైన కూడా భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. మరోవైపు కరీంనగర్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్,మంచిర్యాల,సిద్ధిపేట వెళ్ళే వాహనాలు ట్రాఫిక్ జామ్ బొల్లారం రోడ్డు పై దాదాపు 4 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ నిలిచిపోయింది. కూకట్ పల్లి, ముంబై జాతీయ రహదారి వెంట.. మియాపూర్ బాచుపల్లి అన్నీ ఏరియాల్లో భారీగా ట్రాఫిక్ జాం అయినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ రూట్ లో 3కిలోమీటర్ల జర్నీకి 2గంటల పైగా సమయం పడుతోంది. మరోవైపు సికింద్రాబాద్ బొల్లారం రోడ్డుపై దాదాపు 5 కిలోమీటర్ల వాహనాలు నిలిచిపోయాయి. JBS నుండి ORR వెళ్ళడానికి 2 గంటల సమయం పడుతుందని చెబుతున్నారు.

# ఆసియా కప్ ముందు టైమ్ పాస్: దులీప్ ట్రోఫీ 2025.. పూర్తి షెడ్యూల్, స్క్వాడ్ వివరాలు






**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా కప్ కు ముందు టీమిండియా క్రికెట్ ఫ్యాన్స్ కు చిన్న ఊరట. నెలాఖరులో దేశవాళీ ప్రతిష్టాత్మక టోర్నీ దులీప్ ట్రోఫీ జరగనుంది. ఆగస్టు 28 నుంచి బెంగళూరులో మొదలయ్యే ఈ టోర్నీలో నార్త్ జోన్.. ఈస్ట్ జోన్‌తో, సెంట్రల్ జోన్.. నార్త్ ఈస్ట్ జోన్‌తో తలపడనున్నాయి. ఇండియా వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ సెంట్రల్ జోన్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. సౌత్ జోన్ జట్టుకు తిలక్ వర్మ.. ఈస్ట్ జోన్ జట్టుకు ఇషాన్ కిషన్.. వెస్ట్ జోన్ జట్టుకు శార్దూల్ ఠాకూర్ కెప్టెన్సీ చేయనున్నాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభమాన్ గిల్ నార్త్ జోన్ కు కెప్టెన్సీ చేయనున్నాడు. నార్త్ ఈస్ట్ జోన్ జట్టు ప్రకటించాల్సి ఉంది. ఈ టోర్నీలో మొత్తం 6 జట్లు తలపడనున్నాయి. నార్త్ జోన్, సౌత్ జోన్, ఈస్ట్ జోన్, వెస్ట్ జోన్, సెంట్రల్ జోన్, నార్త్ ఈస్ట్ జోన్ జట్లు టైటిల్ కోసం పోరాడనున్నాయి. ప్రారంభ మ్యాచ్‌లో నార్త్ జోన్ ఈస్ట్ జోన్‌తో తలపడుతుంది. సెంట్రల్ జోన్ క్వార్టర్ ఫైనల్స్‌లో నార్త్ ఈస్ట్ జోన్‌తో తలపడుతుంది. 2023లో చివరి జోనల్ ఎడిషన్‌లో ఫైనలిస్టులుగా నిలిచిన సౌత్ జోన్, వెస్ట్ జోన్ సెమీ-ఫైనల్‌కు అర్హత సాధించాయి. ఈ టోర్నమెంట్ బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నిర్వహించబడుతుంది. సెప్టెంబర్ 11 నుంచి 15 వరకు ఫైనల్ జరుగుతుంది.

**దులీప్ ట్రోఫీ 2025 పూర్తి జట్లు**

**సౌత్ జోన్ జట్టు:**
తిలక్ వర్మ (కెప్టెన్), మహ్మద్ అజారుద్దీన్ (వైస్ కెప్టెన్), తన్మయ్ అగర్వాల్, దేవదత్ పడిక్కల్, మోహిత్ కాలే, సల్మాన్ నిజార్, నారాయణ్ జగదీశన్, త్రిపురాన విజయ్, ఆర్ సాయి కిషోర్, తనయ్ త్యాగరాజన్, విజయ్‌కుమార్ వైషక్, నిధీష్ భూషణ్, నిధేష్ భూషణ్. గుర్జప్నీత్ సింగ్, స్నేహల్ కౌతంకర్.

**ఈస్ట్ జోన్ జట్టు:**
ఇషాన్ కిషన్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్ (వైస్ కెప్టెన్), సందీప్ పట్నాయక్, విరాట్ సింగ్, డెనిష్ దాస్, శ్రీదమ్ పాల్, శరణ్‌దీప్ సింగ్, కుమార్ కుషాగ్రా, రియాన్ పరాగ్, ఉత్కర్ష్ సింగ్, మనీషి, సూరజ్ సింధు జైస్వాల్, ముఖేష్ కుమార్, ఆకాశ్ దీప్, మహ్మద్ షమీ.

**వెస్ట్ జోన్ జట్టు:**
శార్దూల్ ఠాకూర్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, ఆర్య దేశాయ్, హార్విక్ దేశాయ్ (వికెట్-కీపర్), శ్రేయాస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్, రుతురాజ్ గైక్వాడ్, జయమీత్ పటేల్, మనన్ హింగ్రాజియా, సౌరభ్ నవాలే (వికెట్ కీపర్), ములానీ, తనిష్ కొటియన్, ధర్మేంద్ర జడేజా, తుషార్ దేశ్‌పాండే, అర్జన్ నాగ్వాస్వాలా

**నార్త్ జోన్ జట్టు:**
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), శుభమ్ ఖజురియా, అంకిత్ కుమార్ (వైస్ కెప్టెన్), ఆయుష్ బడోని, యష్ ధుల్, అంకిత్ కల్సి, నిషాంత్ సంధు, సాహిల్ లోత్రా, మయాంక్ దాగర్, యుధ్వీర్ సింగ్ చరక్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, అన్షుక్ వాంబోజ్, కన్వాక్ కంబోజ్, ఆకిబ్ నబీ, వధవాన్

**సెంట్రల్ జోన్ జట్టు:**
ధృవ్ జురెల్ (కెప్టెన్, వికెట్ కీపర్), రజత్ పాటిదార్, ఆర్యన్ జుయల్, డానిష్ మలేవార్, సంజీత్ దేశాయ్, కుల్దీప్ యాదవ్, ఆదిత్య ఠాకరే, దీపక్ చాహర్, సరాంశ్ జైన్, ఆయుష్ పాండే, శుభమ్ శర్మ, యశ్ రాథోడ్, మన్ ఖావ్ దూబే, హర్ష్ దూబే, మానవ్ సుతార్, ఖలీల్ అహ్మద్

**క్వార్టర్-ఫైనల్స్**
ఆగస్టు 28-31, 2025: నార్త్ జోన్ vs ఈస్ట్ జోన్ - వేదిక: BCCI COE గ్రౌండ్ 1, బెంగళూరు
ఆగస్టు 28-31, 2025: సెంట్రల్ జోన్ vs నార్త్ ఈస్ట్ జోన్ - వేదిక: BCCI COE గ్రౌండ్ 2, బెంగళూరు

**సెమీ-ఫైనల్స్**
సెప్టెంబర్ 4-7, 2025: సౌత్ జోన్ vs విన్నర్ QF1 - వేదిక: BCCI COE గ్రౌండ్ 1, బెంగళూరు
సెప్టెంబర్ 4-7, 2025: నార్త్ జోన్ vs విజేత QF2 - వేదిక: BCCI COE గ్రౌండ్ 2, బెంగళూరు

**ఫైనల్**
సెప్టెంబర్ 11-15, 2025: ఫైనల్ - వేదిక: BCCI COE గ్రౌండ్ 1, బెంగళూరు

# నేను చేసిన తప్పు అదే: రషీద్ ఖాన్

## సర్జరీ తర్వాత తొందరపడి క్రికెట్ ఆడానని రషీద్ ఖాన్ వెల్లడి
## ఆ పొరపాటు వల్లే ఐపీఎల్‌లో విఫలమయ్యానని అంగీకారం
## సలహాలు పాటించకుండా టెస్ట్ మ్యాచ్ ఆడటమే దెబ్బతీసిందన్న స్పిన్నర్
## ఐపీఎల్ తర్వాత రెండు నెలల పాటు ఆటకు విరామం
## ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టి 'ది హండ్రెడ్' టోర్నీతో ఘనంగా పునరాగమనం




**హైదరాబాద్ పెన్ పవర్:** వెన్నుకు జరిగిన సర్జరీ తర్వాత విశ్రాంతి తీసుకోకుండా, వెంటనే క్రికెట్ ఆడడమే తాను చేసిన పెద్ద తప్పు అని ఆఫ్ఘనిస్థాన్ స్టార్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ అంగీకరించాడు. ఆ పొరపాటు కారణంగానే తన శరీరంపై తీవ్ర ఒత్తిడి పడి, ఐపీఎల్ 2025 సీజన్‌లో దారుణంగా విఫలమయ్యానని మనసు విప్పాడు. రెండు నెలల సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగిన రషీద్, ప్రస్తుతం ఇంగ్లండ్‌లో జరుగుతున్న 'ది హండ్రెడ్' టోర్నీలో అద్భుత ప్రదర్శనతో పునరాగమనం చేశాడు. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత రషీద్ ఖాన్ వెన్ను సర్జరీ చేయించుకున్న విషయం తెలిసిందే. అయితే, గాయం నుంచి పూర్తిగా కోలుకోకుండానే తిరిగి ఆడటం మొదలుపెట్టానని, సరైన రీహాబిలిటేషన్ తీసుకోలేదని రషీద్ చెప్పాడు. "సర్జరీ తర్వాత సుదీర్ఘ ఫార్మాట్లయిన టెస్టులు, వన్డేలకు కొంతకాలం దూరంగా ఉండాలని నాకు సలహా ఇచ్చారు. కానీ నేను వినలేదు. జట్టు అవసరాల రీత్యా జింబాబ్వేతో టెస్ట్ మ్యాచ్ ఆడాను. ఆ మ్యాచ్‌లో దాదాపు 55 ఓవర్లు బౌలింగ్ చేయడం నా వెన్నుపై తీవ్ర ప్రభావం చూపింది. ఆ సమయంలోనే నేను తప్పు చేశానని గ్రహించాను. టీ20ల్లో ఫర్వాలేదు కానీ, టెస్టుల్లో ఆడటం తొందరపాటు నిర్ణయం" అని రషీద్ వివరించాడు. ఈ శారీరక ఇబ్బందుల ప్రభావం ఐపీఎల్ 2025 సీజన్‌లో స్పష్టంగా కనిపించింది. గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడిన రషీద్, తన కెరీర్‌లోనే పేలవ ప్రదర్శన కనబరిచి ఏకంగా 33 సిక్సులు సమర్పించుకున్నాడు. ఐపీఎల్ ముగిసిన వెంటనే, తన తప్పును సరిదిద్దుకోవడానికి రషీద్ ఖాన్ రెండు నెలల పాటు ఆటకు పూర్తిగా విరామం ప్రకటించాడు. అమెరికాలో జరగాల్సిన మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ) నుంచి కూడా తప్పుకున్నాడు. ఈ విరామ సమయంలో పూర్తిగా తన ఫిట్‌నెస్‌పై దృష్టి సారించినట్లు రషీద్ తెలిపాడు. "ఐపీఎల్ తర్వాత మూడు వారాల పాటు బంతిని కూడా ముట్టుకోలేదు. ఎక్కువ సమయం కుటుంబంతో గడిపాను. మానసికంగా రిఫ్రెష్ అవ్వడం చాలా అవసరమనిపించింది. ఆ తర్వాత జిమ్‌లో నడుము కింది భాగానికి బలం చేకూర్చే వ్యాయామాలు చేశాను. వారానికి రెండు, మూడు సార్లు మాత్రమే బౌలింగ్ ప్రాక్టీస్ చేశాను" అని చెప్పాడు.

ఈ విరామం తర్వాత 'ది హండ్రెడ్' టోర్నీలో ఓవల్ ఇన్విన్సిబుల్స్ తరఫున ఆడిన తొలి మ్యాచ్‌లోనే లండన్ స్పిరిట్‌పై కేవలం 11 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టి తన జట్టును గెలిపించాడు. ఈ ప్రదర్శనతో తాను మళ్లీ పూర్తి ఫిట్‌నెస్‌తో ఫామ్‌లోకి వచ్చినట్లు రషీద్ ఖాన్ నిరూపించుకున్నాడు.

## ఎల్లి అవ్రామ్ యొక్క పూజ్యమైన ఇండోర్ వైబ్



# ఆ సినిమా వ్యసనమైపోయింది



ఎవరైనా సరే బాధగా ఉంటే ఆ బాధ నుంచి బయటకు రావడానికి పలు మార్గాలను ఎంచుకుంటారు. కొందరు మంచి మ్యూజిక్ వింటే, మరికొందరు ధ్యానం చేస్తారు. ఇంకొందరు వేరే వేరే వ్యాపకాలను ఎంచుకుంటూ ఉంటారు. కానీ హీరో సత్య దేవ్ మాత్రం తాను బాధలో ఉన్నప్పుడు సలార్ సినిమా చూస్తానని, ఎందుకనేది తనక్కూడా తెలియదని చెప్పారు.

**అరేబియన్ కడలితో ప్రేక్షకుల ముందుకు..**

టాలీవుడ్ లో ఎంతో టాలెంట్ ఉన్న యంగ్ నటుల్లో సత్యదేవ్ కూడా ఒకరు. ఎలాంటి పాత్రలోనైనా ఇట్టే ఇమిడిపోగల సత్యదేవ్, ప్రతీ సినిమాకీ కొత్తదనం చూపిస్తూ నటుడిగా ఆడియన్స్ ను అలరిస్తూ కెరీర్లో ముందుకు దూసుకెళ్తున్నారు. రీసెంట్ గా విజయ్ దేవరకొండ హీరోగా నటించిన కింగ్‌డమ్ సినిమాలో విజయ్ కు అన్న పాత్రలో నటించి మెప్పించిన సత్యదేవ్ ఇప్పుడు అరేబియా కడలి సిరీస్ తో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ ప్రమోషన్స్ లో ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు సత్యదేవ్.

**సలార్ చూస్తే మామూలైపోతా**

సలార్ సినిమా చూడటం వల్ల వెంటనే తన మానసిక స్థితి మారిపోతుందని, బహుశా ఆ సినిమాలోని మ్యూజిక్ వల్ల అవొచ్చు, లేదంటే ఆ సినిమాలో నటించిన ప్రభాస్ అన్న వల్ల అయినా అయుండొచ్చని, లేదంటే ఆ సినిమాలోని పవర్‌ఫుల్ సీన్స్ వల్లనో తెలియదు కానీ సలార్ చూస్తే బాధ నుంచి బయటపడతానని, కారణం ఏదైనా సరే తనకు సలార్ ఓ వ్యసనంలా మారిందని చెప్తున్నారు సత్యదేవ్.

సలార్ సినిమా విషయానికొస్తే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన ఈ సినిమాకు కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించారు. యాక్షన్ ఎంటర్టైనర్ గా వచ్చిన ఈ సినిమాలో మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటించగా, శృతి హాసన్ హీరోయిన్ గా నటించింది. 2023లో రిలీజైన సలార్ ఆ టైమ్ లో బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లను అందుకున్న విషయం తెలిసిందే.

## సిమ్రాన్ కౌర్ బీచ్ డే ఫ్యాషన్



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com